# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 1, మే 2023 — 16 పేజీలు


## ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ అభ్యర్థుల రాతపరీక్ష

- 19 కేంద్రాలు, 14,020 మంది అభ్యర్థులు హాజరు



కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైఫండరీ క్యాడెట్ ట్రైనీ కానిస్టేబుల్ (సివిల్, ఎఆర్, టిఎస్ఎస్‌పి, ఎస్‌పిఎఫ్, ఎస్ఏఆర్, సిపిఎల్, ఎస్ఎఫ్‌సి) అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఆదివారం జరిగిన రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది.

2లో..

# ధాన్యం కేంద్రాలలో రైతుల అష్ట కష్టాలు



2లో..

- 25 రోజుల నుండి కేంద్రాల వద్దనే రైతులు పడిగాపులు
- ఆలస్యంగా ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- వర్షాలతో తడిసిన వరి ధాన్యం
- ధాన్యం కొనుగోలులో అవకతవకలు
- పైరవి కారులదే ముందు కొనుగోలు
- టోకెన్లు రైతులకు అందజేయని వైనం
- టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచక తడిసిన ధాన్యం
- కేంద్రాలలో నిబంధనలు పాటించని అధికారులు
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

ఎండనక, వానవనక ఆరుకాలం శ్రమిస్తున్న రైతులు వరి ధాన్యం విక్రయాలకై ధాన్యం కేంద్రాలకు తీసుకెళ్లగా 25 రోజుల నుండి రైతులు ధాన్యం కేంద్రాల వద్దనే నిరీక్షిస్తున్నారు. వరి ధాన్యం కేంద్రాలు ముందుగా ప్రారంభం కాక పోవడం గత 7 రోజుల నుండి వడగళ్లవానతో కళ్లలో ధాన్యం తడువడం మళ్లి ధాన్యం ఆరబెట్టడం ధాన్యం మ్యాచర్ రాక పోవడంతో ధాన్యం కేంద్రాల వద్ద రైతులు నరక యాతన అనుభవిస్తున్నారు.

# నూతన సచివాలయంలో ప్రత్యేక పూజలు



సంతకం చేస్తున్న మంత్రి దృశ్యం

వివరాలు 2లో..

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

నూతన సచివాలయం ఛాంబర్‌లో ఎస్సీ అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పూజలు వేదమంత్రోచ్ఛరణాలు నిర్వహించి మంత్రి కొప్పులను ఆశీర్వదించిన అర్చకులు, ఎస్సీ సబ్ ప్లాన్ ఫైల్‌పై మొదటి సంతకం చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్.

నిర్వహించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎస్సీ సబ్ ప్లాన్ ఫైల్‌పై మొదటి సంతకం చేసిన మంత్రి

2లో..

# ధాన్యం కొనుగోళ్లపై బహిరంగ చర్చకు సిద్ధమా?



-కొన్నామని చెప్తున్నది ఎంత..? అసలు కొన్న ధాన్యం ఎంత ..?

-రైతులు ఏడుస్తుంటే మీ అనుచరులు డాన్సులు చేస్తారా..?

-11 జిల్లాల్లో ఒక్క మెట్రిక్ టన్ను ధాన్యమైనా కొనుగోలు చేశారా ...?

-మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోళ్లపై మంత్రి గంగుల కమలాకర్‌కు మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ధాన్యం కొనుగోళ్లలో మంత్రి గంగుల కమలాకర్ చెప్తున్నది అవాస్తవాలే అని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అవస్తవాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. మంత్రి గంగుల కమలాకర్ రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని చెబుతున్నారు.

# చారిత్రకమైన చైతన్య దినం



2లో..

ప్రపంచ శ్రామిక దినం మేడే-కార్మికుల హక్కుల చరిత్రలో ముఖ్యమైన రోజు

కరీంనగర్ ప్రభాతవార్త:

యాంత్రిక యుగం రాకముందు మనిషి గంటల కొద్ది పని చేసేవాడు అదొక బానిస బతుకు. మనిసి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏ విధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ చైతన్యం కూడా పెరిగాయి, అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. మేడే ఒక చారిత్రాత్మకమైన చైతన్య దినం. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న సమయంలో మేము మనుషులమే మా శక్తి కూడా పరిమితులు ఉంటాయి.

# ధాన్యం కొనుగోళ్లపై బహిరంగ చర్చకు సిద్ధమా ?

కరీంనగర్ ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** కానీ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ అధికారిక వెబ్సైట్ వివరాల ప్రకారం తేదీ 27 ఏప్రిల్ 2023 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కేవలం 4 లక్షల 81వేల 44 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, అందులో 11 జిల్లాలో ఇప్పటివరకు ఒక్క ధాన్యపు గింజ కొనుగోలు జరగలేదని, ఆరు జిల్లాల్లో 1 మెట్రిక్ టన్నులలోపు ఎనిమిది జిల్లాల్లో 2000 మెట్రిక్ టన్నుల లోపు మిగతా ఏడు జిల్లాల్లో నిజామాబాద్ 1 లక్షా 50 వేల 016 మెట్రిక్ టన్నులు, కామిరెడ్డి 26,042 మెట్రిక్ టన్నులు, జనగాం 3693 మెట్రిక్ టన్నులు, ఖమ్మం 8198 మెట్రిక్ టన్నులు, నల్గొండ 1,59,040 మెట్రిక్ టన్నులు, సూర్యాపేట 52,702 మెట్రిక్ టన్నులు, వనపర్తి 14,816 మెట్రిక్ టన్నులు, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ జిల్లాలో కేవలం 2,267 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని స్పష్టమవుతుంది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొను గోలులో జాప్యం చేయడం వలన ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయవలసిన ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవడం వలన అకాల



వర్షాలతో రోడ్లపై కుప్పలుగా పోసిన ధాన్యం వర్షం నీటిలో కొట్టుకుపోయి రైతులు అకాల వర్షాలతో రోడ్లపై కుప్పలుగా పోసిన ధాన్యం వర్షం నీటిలో కొట్టుకుపోయి రైతులు లబోదిబోమంటున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రోడ్లపై పోసిన వరి ధాన్యం ఇందుకు నిదర్శనం, ఈ పరిస్థితుల్లో రైతులను కదిలిస్తే కన్నీరు పెడు తున్నారు. ఆదుకో వలసిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నష్ట పరిహారం ప్రక టించక పోగా తడిసిన ధాన్యాన్ని కొనకుండా తాలు, తరుగు, తేమ పేరుతో కోతలు విధిస్తూ రైతులను ఆవేదనకు గురి చేస్తుంది. ఇప్పటికైనా బాధ్యత గల మంత్రి పధవిలో ఉంటూ ధాన్యం కొనుగోలు విషయంలో అవస్తవాలను చెబుతూ అటు రైతులను ఇటు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మానుకొని, వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు పరిహారం అందించడం తోపాటు, కనీసం మద్దతు ధరతో పాటు తడిసిన ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ మంత్రి రైతుల పట్ల తమకున్న చిత్తశుద్దిని నిరూపించుకోవలని తెలియజేస్తున్నాము.

# నూతన సచివాలయంలోని తన చాంబర్లో ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :**నూతన సచివాలయం ఛాంబర్లో ఎస్సీ అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పూజలు వేదమంత్రోచ్చరణలు నిర్వహించి మంత్రి కొప్పులను ఆశీర్వదించిన అర్చకులు,ఎస్సీ సబ్ ప్లాన్ ఫైల్పై మొదటి సంతకం చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్.రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నూతన సచివాలయంలో తన ఛాంబర్లో సతీమణి స్నేహలత,కూతురు నందిని,అల్లుడు అనిల్ కుమార్,మనవడు భవానీ నిశ్చల్తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జగిత్యాల జిల్లా జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్,ఎంపి వెంకటేష్నేత,ఎమ్మెల్సీ ఎల్.రమణ,పెద్దపెల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్గుప్తా, ఉమ్మడి కరీంనగర్ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్రెడ్డి,రామగుండం మేయర్ అనిల్,జగిత్యాల పెద్దపల్లి జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లు చంద్రశేఖర్గౌడ్,రఘువీర్సింగ్,రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఒరుగంటి రమణరావు,జెడ్పిటిసిలు బాధినేని రాజేంధర్,రాజేంధర్రావు,ధర్మారం మండలం నందిమేడారం ప్యాక్స్ చైర్మన్ బలరాం,జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మకరంద్,ఎస్సీ అభివృద్ధి ,మైనార్టీ,దివ్యాంగుల శాఖ అధికారులు,సిబ్బంది,జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం కేంద్రాలలో రైతులు అష్ట కష్టాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు క్రొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేశారు.జిల్లాలో సాగు నీరు ఎక్కువ ఉండటంతో జిల్లాలో 3 లక్షల ఎకరాల పైన వరిపంట సాగు చేశారు.కాగా ఈ యాసంగిలో వరి పంట అగ్గితెగులు, మొగిపురుగు, మెడవిరుపు తదితర రోగాలు రావడంతో రైతులు అనేక రకాల మందులు పిచికారి చేసి కొంత మేరకు వరి పంట



పండిచుకున్నారు. కాగా 25 రోజుల క్రితమే రైతులు దాన్యం విక్రయాలకై ధాన్యం కోనుగోలు కేంద్రాలలో తీసుకచ్చి పోసి ఉంచినారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాష మార్చి నెల 31 న అధికారులతో కలెక్టరెట్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వరి ధాన్యం త్వరగా ప్రారంభించాలని అదేశించారు. అలాగే జిల్లాలో 2022, 2023 సంవత్సరంలో 118040 హెక్టార్లలో వరి సాగు జరిగిందని 531510ఎంటిఎస్ ల వరి ధాన్యం కొనుగోలు కై ప్రణళిక సిద్దం చేయాలని ధర గ్రేడ్ ఎ 2060 రూాలు, కామన్ ధరల 2040 ఉండాలన్నారు. ఐకెపి ద్వారా 144, పిఏసిఎస్ ద్వారా 275 మొత్తం 419 కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేయాలని అదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 2 ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందు బాటులో ఉంచాలని, టోకెన్ పద్దతి పాటించాలని రైతులకు సరిపడు టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని ఏరోజుకు అరోజు ఎప్ఏక్యూ చెక్ చేసి రికార్డు చేయాలని అదేశించారు. కేంద్రాలలో ధాన్యం అధిక తూకం



వేయరాదని కేవలం బస్తాకు 40.650 కేజీలు తూకం వేయాలని కేంద్రాలలో ట్యాబ్లను కొనుగోలు చేయాలని అలాగే కేంద్రాలలో మౌలిక వసతులైన నీడ, మంచినీరు, తాత్కాలిక టాయిలెట్స్ సమకూర్చాలని, విద్యుత్ కనెక్షన్ అన్ లైన్ వసతి ఉండాలని ప్రతి ఒక్క అధికారి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు ఎవరైన ఫేక్ ట్రాక్ చిట్ ద్వారా అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగా ఇప్పటి వరకు జిల్లాలో ఐకేపి ద్యారా 145 కేంద్రాలు వారం రోజుల క్రితం ప్రారంభించి 11 వేల క్వింటళ్ల ధాన్యం కోనుగోలు చేసినట్లు సంబందిత సిబ్బంది తెలిపారు. అలాగే పిఏసిఏస్ ద్వారా ఇప్పటికి 266 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. మరో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సోమవారం ప్రారంభించనున్నారు. వర్షాలు కురువడంతో కల్లాలో పోసిన ధాన్యం తడిసి మ్యాచుర్ రావడం లేదు. 17 శాతం మ్యాచుర్ వస్తేనే ధాన్యం కొనుగోలు చేయడానికి వీలుంది. కాగా వారం క్రితం ధాన్యం కొనుగోల కేంద్రాలు ప్రారంభించడంతో అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. కాగా ఇప్పటికి ధాన్యం కేంద్రాలలో రైతులకు టోకెన్లు ఇవ్వడంలేదని, ప్యాడి క్లీనింగ్ మిషన్లు అందుబాటులో లేవని అసలు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడం లేదని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా కొన్ని కేంద్రాలలో ధాన్యం టోకెన్ ఇవ్వక పోగా వరుస క్రమంలో ధాన్యం విక్రయాలు జరుగడం లేదని సిబ్బందిని మచ్చిక చేసుకోని మ్యాచుర్ రాకపోయిన ముందు వచ్చిని రైతులవి వేనుక వేనుక వచ్చిన రైతుల ధాన్యం ముందు తూకం వేస్తున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక కేంద్రాలలో ఎలాంటి మౌళిక వసతులు కల్పించ లేదని, నీడ, నీటి వసతి కూడ ఏర్పాటు చేయడం లేదని రైతులు పేర్కొంటున్నారు.ఇప్పటికైన సంభందిత అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జిల్లా కలెక్టర్ అదేశించిన విదంగా రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం కోనుగోలులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా, కేంద్రాలలో మౌళిక వసతులు కల్పిస్తూ త్వరగా ధాన్యం విక్రయాలు జరిపి రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని రైతులు పేర్కొంటున్నారు

**నత్తనడకన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబిసున్నారు.**

**నొముల విక్రం రెడ్డి**

**రైతు కోసునూరు పల్లి**

ధాన్యం కేంద్రాలు 10 రోజుల క్రితం నుండి ప్రారంభించారని అలస్యం చేయడంతోనే అకాల వర్షాలు, వడగళ్ల వానలతో కళ్లాలో ఉన్న ధాన్యం కాతడిసి రైతులు తీవ్రంగా నష్ట పోయారని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను అదుకోవాని పేర్కొన్నారు.

**గతంలో కంటే ఈ యాసంగి ముందే ప్రారంభించాం..**

**రామానుజాచారి**

**డిసిఓ జగిత్యాల జిల్లా**

గత సంవత్సరం ఏప్రిల్ మాసం చివరలో ప్రారంబిస్తే ఈ సంవత్సరం యాసంగి పంట ధాన్యం కొనులుకై కేంద్రాలు ఏప్రిల్ 15 నుండి ప్రారంభించామని ఈ సంవత్సంరం అకాల వర్షాలు,వడగళ్లవానలతో రైతులు కొంత ఇబ్బంది పడ్డారని వాస్తవమే నన్నారు. జిల్లాలో ఇప్పటికి పిఏసిఏస్ ద్వారా 266 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాము, మరో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సోమవారం ప్రారంభించి త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ అభ్యర్థుల రాతపరీక్ష

## -19 కేంద్రాలు .. 14,020 మంది అభ్యర్థులు హాజరు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:




**మొదటిపేజి తరువాయి :**పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైఫండరీ క్యాడెట్ ట్రైనీ కానిస్టేబుల్(సివిల్/ ఎ.ఆర్/ టిఎస్ఎస్పి/ ఎస్పిఎఫ్/ ఎస్ఏఆర్, సిపిఎల్/ ఎస్ఎఫ్ఓ) అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఆదివారం జరిగిన రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. 14,188 మంది అభ్యర్థులకు గాను 14,020 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 168 మంది గైర్హాజర్ అయ్యారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పిజి కళాశాల, వివేకానంద ఇంజనీరింగ్ కళాశాల, తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలో గల వాగేశ్వరి, నుస్తులాపూర్లోని జ్యోతిష్మతి, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల సందర్భంగా ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలుగకుండా పటిష్ట క్రమబద్ధీకరణ చర్యలు తీసుకున్నారు. పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్ సెంటర్లను మూసిఉంటారు. నగరంలోని లాడ్జిలను తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన వివరాలు తీసుకున్నారు. క్యూపద్ధతి ద్వారా అభ్యర్థులను పరీక్షాహాల్లోకి అనుమతించారు. పురుష, మహిళ అభ్యర్థులను వేర్వేరుగా తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల బయోమెట్రిక్ వివరములను నమో

# చారిత్రకమైన చైతన్య దినం

కరీంనగర్ ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న సమయంలో మేము మనుషలమే మా శక్తి కూడా పరిమితులు ఉంటాయి. ఈ చాకిరి మేము చేయలేము అని పిసముల్లని వదిలేసి, ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాటం చేసి, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం, కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనం.24 గంటలలో 8 గంల పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు వినోదం అన్నవి పోరాటం ద్వారా సాధించుకున్నారు. 1923లో మొదటిసారిగా భారతదేశంలో మేడేను పాటించడం జరిగింది. 1920లో ట్రెడ్ యూనియన్ ఏర్పడడం మూలంగా అప్పటి నుంచే కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్




పరిణామాల వల్ల అసఘటిత కార్మిక వర్గాల, కార్మిక చట్టాలు అమలుగు నోచుకోవడం లేదు. ప్రపంచీకరణ వలన 100 సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడం లేదు. అందుకే ఈ రోజును సంస్మరణ దినంగా, కార్మికుల హక్కుల దినంగా జరుపుకుంటారు. భారతదేశంలో ఈ రోజు సెలవు దినం కార్మికులంతా ఐక్యత సాధించడం కోసం, ఈ రోజు సమావేశాలు ఏర్పాటు చేసుకు భవిష్యత్తు ప్రణాళికల కోసం హక్కులు సాధించడం కోసం చర్చించుకుంటారు.

## క్రీడాకారులకు జెర్సీల పంపిణీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని కొత్తదాంరాజ్‌ఫల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు మాజీ ఎంపిటిసి బద్దం విజయ నర్సారెడ్డి ఆదివారం జెర్సిలు, క్రికెట్ బ్యాట్‌లను ఆదివారం అందజేశారు. ఈ మాజీ ఎంపిపి మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రీడలతో బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి, సుధాకర్, హరీష్, సురేష్, రఘు, మణికంఠ, వాలీబాల్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ




మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ పాలనతో ప్రజలు, నిరుద్యోగులు, యువత విసిగిపోయారాని, బిజెపి వైపు చూస్తున్నారాని ప్రతి బిజెపి కార్యకర్త ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై, అభివృద్ధిపై అవగాహన కల్పించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ప్రధానమంత్రి మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు హజరై మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయని ప్రతి కార్యకర్త బిజెపి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురభి నవీన్‌కుమార్, రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ మిట్టపల్లి సాయికుమార్, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, ఎంపిటిసి బోగ గంగాధర్, సర్పంచ్ బద్దం సుగుణ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా సురేంధర్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా వేంపేట గ్రామానికి చెందిన అల్లూరి సురేంధర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా గోధూర్ గ్రామానికి చెందిన కోటగిరి చైతన్యలను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుల ఆదేశాలతో నియమక పత్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డిలు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గోరుమంతుల ప్రవీన్‌కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అంది మారుతి, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్, తుమ్మల లింగారెడ్డి, నల్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పిటిసి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని కొత్తదాంరాజ్‌ఫల్లి గ్రామ ఫాక్స్ కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాక్స్ చైర్మెన్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యం తీసుకవచ్చి అమ్మక కొనుగోలు జరిపి ప్రభుత్వ మద్దతుధర పొంది లబ్ధిపొందాలన్నారు. ఈ కార్య క్రమంలో పాక్స్ డైరెక్టర్లు నిగ రాజం, నారాయణరెడ్డి, నాయకులు బద్దం కమలాకర్‌రెడ్డి, నర్సారెడ్డి, ఆదిరెడ్డి, నిగరవి, పాక్స్ సిఈఓ భూమేష్, తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

### -కాంగ్రెస్ కిషన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వాటికి సత్యంరెడ్డి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

యువత క్రీడలపై అసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ కిషన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వాటికి సత్యంరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని వేంపల్లి గ్రామంలో పాతబస్తి క్రికెట్ జట్టుకు జెర్సిలను అందజేశారు. ఈ సందర్భంగా సత్యంరెడ్డి మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సాహించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గి ఎల్లప్పుడు ఉల్లాసంగా ఉండేందుకు



దోహదపడుతాయని తెలిపారు. అంతకు ముందు యూత్ సభ్యులు ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పోతు శేఖర్, సీనియర్ నాయకులు తోట సంతోష్, మారిశెట్టి మహేష్, మిట్టపల్లి జలపతిరెడ్డి, సత్యనారాయణ, గ్రంథలయ ఇంచార్జి గణవేని రమేష్, వేల్పుల రాజు, శ్రీధర్, శివ, రమేష్, పోతు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని మేడిపల్లి జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో 2002-2003లో పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. పదో తరగతి పూర్తి 20సం.లు గడిచిన సందర్భంగా విద్యార్థులు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. పాఠశాల తరగతి గదిలో చదివిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఆటపాటతో ఉల్లాసంగా గడిపారు. తమకు విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులను పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించినప్పుడే తమకు సంతోషంగా ఉంటుందన్నారు. 20సంవత్సరాల తర్వాత విద్యార్థులతో కలిసి ఇలా కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పీస్ తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు సుదర్శన్, మహేందర్, చిన్నయ్య, లక్ష్మణ్, బాలకిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మంగారి ఆలయంలో శ్రీ మద్విరాట్ పోతూలూరి వీరబ్రహే ంద్రస్వామి వారి 330వ ఆరాధర గురుపూజ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. కాగా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయంను సిఎం కెసిఆర్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం సిఎం కెసిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపి, పూలబొకే అందజేసి, ఆశీర్వాదం తీసుకున్నారు.

## సిఎం కెసిఆర్‌కు కంకణం కట్టిన జడ్పిటిసి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి కంకణం కట్టారు. తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయంను సిఎం కెసిఆర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌ను పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి కలిశారు. సిఎం కెసిఆర్‌కు కుడి చేతికి కంకణం కట్టారు.

## మంత్రి హరీష్ రావును కలిసిన కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఫయాజ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును యైటింక్లయిన్ కాలనీకి చెందిన కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ఫయాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరా బాద్‌లో నూతన సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నూతన సచి వాలయంలోని ఛాంబర్‌లో మంత్రి హరీష్ రావును మహ మ్మద్ ఫయాజ్ కలిసి పూలబొకే అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.



## నాబార్డు వారి ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్

అనంతగిరి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త



నాబార్డు నల్లగొండ క్లస్టర్ కార్యాలయం ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సమాఖ్య కార్యాలయం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాబార్డు జిల్లా అధికారి ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ నాబార్డు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బ్యాంకర్ల స్వయం సహాయక బృందాల బ్యాంకు లింకేజీ పథకాలు, పీఎంఈజీపీ, ముద్ర, సామాజిక భద్రతా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, జడ్పీటీసీ ఉమ, ఎంపిటిసి, జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పున:ప్రతిష్ట పూజలు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో బొడ్రాయి పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో దేశ గురువు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మ, బొబ్బిలి అంజయ్య, యానాల శ్రీనివాస్ రెడ్డి, కుందూరు సత్యనారాయణ రెడ్డి, గుణుకుల సంజీవరెడ్డి, జంగలి అనిత మల్లికార్జున్ , బొబ్బిలి వెంకన్న, కుందూరు ప్రవీణ్,జంగలి వెంకన్న, ఊదరి అంజయ్య, ఎలుక లింగయ్య,శివ, గుండబోని శివ, మేడబోయిన శ్రీకాంత్, వంగూరి లింగయ్య తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి శ్రేణులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్‌కీ బాత్ 100వ కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణం రామచంద్రాగూడెం శక్తి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. చల్లమల్ల సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ పాలక్ బిజెపి నాయకురాలు సినీనటి కవిత దశరథరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బంగారుగడ్డ రామచంద్రగూడెం ప్రాంతాలకు చెందిన బిజెపి శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నిడమనూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 30:



నిడమనూరు జిల్లా పరిషత్ హై స్కూల్ 1989-90 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఒకరినొకరు పరిచయం చేసుకొని , కోలాటాలు, వాయుద్య కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా బ్యాచ్‌లో చనిపోయిన వారికి నివాలులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలో మాజీ హెడ్ మాస్టర్ యుగేందర్‌రెడ్డి, కుబేరుడు, నర్సింహ, సీతయ్య, గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, వెంగల్‌రెడ్డి, పాండు, రంగయ్య, శోభ, గౌరీ, మంగమ్మ, సుమీత, రమణ, అంజనేయులు, జంగిలి శ్రీను, ఎటుకూరి శ్రీను, పాండు, రంగయ్య, వెంకన్న, భాస్కర్, షహీద్ తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ళ ప్రాయంలో అపూర్వ కలయిక

### ఘనంగా ఎల్ఎఫ్‌డబ్ల్యూడబ్ల్యూ విద్యార్థుల సంబరాలు

నల్లగొండ టౌన్ (ప్రభాతవార్త



50 ఏళ్ళ ప్రాయంలో చిన్నతనంలో తనతోపాటు విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఒకే వేదికపై కలవడం ఎంతో మధురాను భూతిని కలిగించింది.ఆదివారం పట్టణం లోని ఐ ఎం ఏ హాల్లో నల్గొండ లిటిల్ ఫ్లవర్ విజ్ఞాన మందిర్ (ఎల్ఎఫ్‌విఎమ్) 1975 నుండి 1981 వరకు చదువుకున్న ఎలిమెంటరీ స్కూల్ బ్యాచ్ అ"పూర్వ" విద్యార్థులు 42 ఏళ్ళ తర్వాత తిరిగి కలుసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళణం ఘనంగా నిర్వహించారు. స్నేహితులంతా కలుసుకున్న వేళ ఉద్విగ్నతతో కూడిన ఉత్తేజకరమైన మధుర క్షణాలు ఆవిష్కృతం అయ్యాయి.పూర్వ విద్యార్థుల కలయిక ద్వారా తీపి జ్ఞాపకాలను నెమరవేసుకోవడమే కాదు.. తాము చదువుకున్న నల్గొండ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను శ్రీకారం చేట్టారు."ఎల్ఎఫ్‌విఎమ్ రీయునియన్ బ్యాచ్" విద్యార్థులు. నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో 450 మంది రోఊలకు ఆహారం పంపిణీ చేశారు.మదర్ థెరిస్సా చికిత్స కేంద్రం వద్ద సుమారు 60 మంది మానసిక రోగులకు సహాయం, శిశుగృహాలో పాలపొడి, న్యాప్‌కిన్‌ల పంపిణీ చేశారు. మరణించిన తమ సహచర బ్యాచ్ మేట్ కూతురును ఇంటర్మీడియట్ చదివించే బాధ్యతను తీసుకుని రెండు లక్షల రూపాయల ఫండ్‌ను తయారుచేసి గౌతమీ జూనియర్ కాలేజీకి అందజేశారు. అమ్మాయిని చదివించే విషయంలో గౌతమి జూనియర్ కాలేజ్ యాజ మాన్యం అందించిన సహకారానికి రీయునియన్ బృందం ధన్య వాదాలు తెలిపారు. ఆత్మీయ సమ్మేళ ణానికి ముందు తమతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రులు చనిపోయిన 11 మంద స్నేహితులకు సంతాపం తెలిపి , మౌనం పాటించారు.పదేళ్ళ వయసులో చేసిన చిలిపి చేష్టలు, తుంటరి పనులు గుర్తు చేసుకున్నారు. పాటలు, డాన్సులతో కేరింతలు కొట్టారు. ఈ సమ్మేళణంలో బ్యాచ్‌మేట్ డా॥అనిత రాణి కన్వీనర్‌గా సారధ్యం వ్యవహరించారు. ఎఱుక లలిత గౌతం, గోలి ప్రాద్ రాజు, సుబుర్ అలీ, విజయ్, యూసుఫ్ అలీ, కుల్దీప్ సింగ్, నరేందర్ , సుధ, శ్రీధర్, అరుణ, కరుణ, మాధవి, రమ, మహేందర్ ముసుకు తదితరులు ఉన్నారు.

# జనసంద్రంగా 19వరోజు హాత్‌సే హాత్ జోడో యాత్ర

మిర్యాలగూడ, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న హాత్‌సే హాత్ జోడో యాత్ర 19వరోజు గోగువారిగూడెం నుంచి ప్రారంభించి ఐలాపురం, కుంటకింది తండా, కొరియాతండా మీదుగా మైసమ్మ కుంటతండా, సీడ్ ఫార్మ్‌తండా, ట్యాంక్ తండా, బాగ్యాతండా, రాఘవంవరపు తండా, గోవ సముద్రం తండాకు చేరుకోవడం జరిగింది. జోడోయాత్ర జనసంద్రంగా సాగింది. ఈ సందర్భంగా తండా ప్రజలను ఉద్దేశించి బిఎల్ఆర్ మాట్లాడుతూ గిరిజనతండాలలో ప్రజల స్థితిగతులు అధ్వానంగా ఉండటానికి, ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్లక్ష్యం పాలనే కారణమని పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10శాతం రిజర్వ్యేషన్లు, మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గిరిజన బంధు, చదువుకున్న యువతీయువకులకు ఉద్యోగాలు అందించావా అని ప్రశ్నించారు. గిరిజన ఆడబిడ్డలతో, నాకు జన్మజన్మల అనుబంధం ఉన్నట్టుగా అనిపిస్తుందని అందుకేవారిని మా ఇంటి ఆడబిడ్డలా గౌరవిస్తానన్నారు. గత దశాబ్దకాలంగా సమాజ సేవ చేస్తున్న బిఎల్ఆర్ బ్రదర్స్, రాజకీయాలలో నిస్వార్థంగా సేవచేసే ప్రయత్నం చేస్తున్నా మన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం మా సంపాదనలో ఆఖరి రూపాయి వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో కృషిచేసి మిర్యాలగూడలో కాంగ్రెస్ జెండాను ఎగరేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, తమ్మడబోయిన అర్జున్, వెంకటేశ్; అనిల్, ఎంపిటిసి ధర్మనాయక్; శంకర్ రెడ్డి, సూర్యనాయక్, వెంకన్న నాయక్, కోటి యాదవ్, హరిబాబూ, బలరాం నాయక్, శ్రీను నాయక్, మహేష్ నాయక్, రాజాలు, భాస్కర్, షుస్సేన్, హర్యానాయక్; బాలూ, రావి, బాలాజీ, చిరంజీవి, రమేష్, రాజా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మాడ్గులపల్లి ఏప్రిల్ 30 (ప్రభాతవార్త




మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1995-96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు బాల్యంనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగ, వ్యాపార, కుటుంబ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పదిరి యాదగిరి, మధు, పిట్టల శ్రీను, సురేందర్, శేఖర్, నాగమణి, ఇందిర, స్వప్న, సునీత, సువర్ణ, విజయలక్ష్మి, సనిమా, ఫారహత్ భాను, సైదిరెడ్డితోపాటు పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానానికి విరాళము

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిత్యం నిర్వహించే అన్నదాన కార్య క్రమానికి తమ పెళ్ళిరోజు సందర్భంగా నల్లగొండ వాస్తవ్యులు కట్ల తిరుమలి అనసూర్య(విశ్రాంత ఉపాధ్యాయులు) దంపతులు ఆదివారం రూ.5000 విరాళం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నర్సిరెడ్డి, శివ, మాజీ ధర్మకర్త రాధారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచు యాదయ్య

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త



రాష్ట్ర నూతన సచివాలయ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా నూతన సచివాలయంలో సిఎం కేసిఆర్‌ను సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ ఆదివారం సిఎం కేసిఆర్‌ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో గడ్డి మోపులు దగ్ధం

నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో 100 గడ్డిమోపులు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన కత్తి నరేష్ పొలం వద్ద నుండి ట్రాక్టర్‌లో గడ్డి మోపులు తీసుకువస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి గడ్డి మోపులు దగ్ధమైనట్లు భాదితుడు తెలిపారు. మంటలు వ్యాపించడంతో పక్కనే ఉన్న మామిడి తోటకు అంటుకోవడంతో నాలుగు మామిడి చెట్లు దగ్ధమయ్యాయి. కోదాడ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన గ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎల్లయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

అకాల వర్షాలకు, ఈదురుగాలులకు వరి, మొక్కజొన్న పంటలతో పాటు మామిడి తోటలు దెబ్బతిన్నందున ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని మండల టిడిపి అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు కోరారు. మార్చి నెలలో అకాల వర్షాలకు వరి పైర్లు దెబ్బతినగా రైతులు నష్టపోతే నేటికీ పరిహారం ఇవ్వలేదన్నారు. ఏప్రిల్‌లో కూడా అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినందున వరికి ఎకరానికి రూ. 10 వేలు, మామిడి తోటలకు ఎకరానికి రూ. 20 వేలు నష్టపరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇస్తుందే తప్ప అమలు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

మునగాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం చేపట్టిన మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని మండల బిజెపి అధ్యక్షుడు భద్రరాజు కృష్ణప్రసాద్ మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో తన స్వగృహంలో కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలతో కలిసి వీక్షించారు. మోదీ ప్రసంగం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడికి నివాళులు

నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు రాంపల్లి చక్రం సంస్మరణ సభ ఆదివారం గ్రామంలో నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముల్కలపల్లి రాములు, పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంతో క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక ం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటరెడ్డి, వీరాంజనేయులు, సైదులు, రాంపల్లి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఎంఈవో సైదులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

నాగారం 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఆదివారం ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండు శ్రీను, గుండెపల్లి అంజయ్య, మానుక సైదులు, నక్క సోమనర్సయ్య, యాట ఉప్పలయ్య, సాయిని కృష్ణయ్య, బండారు సోమయ్య, బండారు శ్రీను, దాసరి పురుషోత్తం, వెలుగు సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ : ఐఎఫ్‌టియు

నకిరేకల్, ఏప్రిల్30, ప్రభాతవార్త:



భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని స్టేడియం వద్ద 137వ మేడే పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి శంకర్, ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి సాధించిన కార్మికు హక్కులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అప్పగించి కార్మికులను కట్టుబానిసలుగా చేసింద న్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో పోరాడాలన్నారు. మేడే కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మోటార్ కార్మికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు కొరకు ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది. దేశంలో మోడీ ప్రభుత్వం దేశభక్తి ముసుగులో దేశ సహజ వనరులను, సంపదను కార్పొరేట్‌కు ధారాదత్తం చేశాడని అన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికుల హక్కులకై 137వ మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. మేడే కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ అన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు జెర్రిపోతుల వెంకన్న, మహేష్, నాగరాజు, మంగమ్మ, పార్వతమ్మ, కేతమ్మ, కవిత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలి

తుంగతుర్తి 30 ప్రభాతవార్త



గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ జీవో విడుదల చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి మూడో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము నియామకమైన నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికి నేటికి ప్రభుత్వం తమ సర్వీసును క్రమబద్ధీకరించకపోవడం అన్యాయమని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబెషన్ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు మహిళ పంచాయతీ కార్యదర్శుల మెటర్నిటి కాలాన్ని పొడిగించాలని అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్ కల్పించాలని ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ వారి సర్వీస్ కాలాన్ని పరిగణించాలని కోరారు. మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జగదీష్, రమేష్, కృష్ణ, శ్రీధర్, శ్రీకాంత్, భీమారెడ్డి, నజీర్, దత్తు, వెంకటలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నూతనకల్ 30 ప్రభాతవార్త



ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంజీవరెడ్డి నిర్వాహకులకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని గుండ్ల సింగారం ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రా న్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షం కారణంగా మొలకెత్తుతున్న ధాన్యాన్ని వేగతరం చేయాలని సూచించారు. నిర్వాహకులు గోనే సంచుల, లారీల సప్లై మిల్లర్ల ధాన్యం దిగుమతి ఆలస్యం దిగుమతి వంటి సమస్యలను తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీరుద్దీన్, కొనుగోలు నిర్వాహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమం

నకిరేకల్, ఏప్రిల్30, ప్రభాతవార్త:

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ (నకిరేకల్) అక్షర ఫౌండేషన్ (సూర్యాపేట) సంయుక్తంగా ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇరు సంస్థల ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్థులు జాయిన్ అవ్వోచ్చని తెలిపారు. తేది 02.05.2023 నుండి తేది 03.05.2023 వరకు నెల రోజులు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఉంటుందని మ్యాథ్స్ ఓరియంటేషన్, స్పోకేన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, కరాటే, డ్యాన్స్, మ్యూజిక్, కంప్యూటర్, ధ్యానం, యోగ, వ్యక్తిత్వ వికాస తరగతులు అనుభవం కలిగిన అధ్యాపకులచే ఆన్‌లైన్ ద్వారా నేర్పిస్తామని అన్నారు. వివరాలకు సెల్: 9299552066, 9705717176 చరవాణిలో సంప్రదించాలని కోరారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

తిరుమలగిరి 30 ప్రభాతవార్త



ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖ భవనానికి తిరుమలగిరి మండల కేంద్రంలో ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ సంఘ భవనం సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇండోర్ గేమ్స్ ఆడుకోవడానికి మానసిక ఉల్లాసానికి పెన్షనర్లకు ఉపయోగపడుతుందని తెలిపారు. సంఘ భవన నిర్మాణం కోసం ప్లాట్‌ను కొనుగోలు చేసి భూమి పూజ చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు సుదర్శన్, జిల్లా కోశాధికారి హామీద్‌ఖాన్, అసిసోయేట్ ప్రెసిడెంట్ రవిందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరి పద్మారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, లక్ష్మీకాంతరెడ్డి, తిరుమలగిరి ప్రధాన కార్యదర్శి బన్సరి నర్సయ్య, కోశాధికారి సత్యనారాయణ, రాములు, విటల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వంగాల నర్సయ్య, అనసూయమ్మ, క్రిష్ణమచారి, ఉపేందర్‌రావు, రామచంద్రయ్య, కృష్ణమూర్తి, దామోదరచారి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు అవినీతిపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ధర్నా

తిరుమలగిరి 30 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన నాయకులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాట్లాడుతూ దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తమ దగ్గర ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో మాట్లాడడం జరిగిందని అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బహిర్గతం చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ముఖ్యమంత్రి మాటలను సుమోటోగా తీసుకోని విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కడెం లింగయ్య, కందుకూరి శ్రీను, నాయకులు అబ్బాస్, శ్రీనివాస్, ప్రశాంత్, మోష, వంశీ, రోహిత్, నరేష్, రామచంద్రు, రాకేష్, అనుదీప్, వెంకట్, సోమన్న, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరిన పంచాయతీ కార్యదర్శుల దీక్షలు..

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)*

నారాయణపురం మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె విజయవంతంగా ఆదివారం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్యదర్శుల దీక్షలకు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రతినిధి బాల్యం వెంకటాచలపతి పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొబిషన్ పీరియడ్‌ను పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలర్ చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలపై సిఎం కేసిఆర్ వెంటనే సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జిల్లా గౌరవ అధ్యక్షులు బోయిన వెంకటేశం, కె.అమరేందర్, సిహెచ్.మమత, సుభాష్,




పాండు, జ్యోతిర్మయి, లక్ష్మీ, సతీష్, శ్రీనివాస్, గంగారం, శ్రీశైలం, సువర్ణ, సంతోష, పర్వీన్, వినయ్, చంద్రశేఖర్‌రెడ్డి, ఊశయ్య, శ్రీనివాస్, దశరథ, మహబూబ్ తదితరులున్నారు.

## కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు

*బీబీనగర్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)*



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మత్స్యకారుల సంక్షేమానికి సుమారు రూ.22 లక్షలతో కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని సర్పంచు బొర్ర సంతోష రమేష్ తెలిపారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగదారి శంకరయ్య, వార్డు సభ్యులు రంగోళ్ల మంజుల, జంగయ్య, సుమన్, రొంపి ఆనంద్ తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*అర్వపల్లి 30 (ప్రభాతవార్త)*



అర్వపల్లిలోని విజ్ఞాన ఉన్నత పాఠశాల 1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అదే బ్యాచ్‌కు చెందిన జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన (గురువులను) ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి షీల్డులు బహూ కరించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ పలకరింపుతో ప్రాంగణం పులక రించింది. చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మాజి, దబ్బెటి యాదగిరి, దారం నాగరాజు, ముత్తయ్య, సతీష్‌రెడ్డి, రమేష్, అంజయ్య, భాష, రాంప్రసాద్, పూర్వ విద్యార్థులు దావుల వీరప్రసాద్ యాదవ్, రామలింగయ్య, రవి, కిరణ్, వీరచారి, బిక్కు, లక్ష్మయ్య, యాదగిరి, నవీన్, పరమేష్, రమేష్, మధుకర్, విద్యార్థి నీలు రేఖ, హేమలత, కవిత, ఇందిరా, ధనలక్ష్మి, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో గొర్రెల కాపరి మృతి

*అర్వపల్లి 30 (ప్రభాతవార్త)*



పిడుగుపాటుతో గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అడివెంల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వడకాల సైదులు(35) బ్రతుకు దెరువు కోసం అడివెంల గ్రామానికి వలస వచ్చి గొర్రెల కాపరిగా జీతం ఉండి జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం గొర్రెలను మేపుతుండగా ప్రమాదవశాత్తు పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సోమవరపు సత్తయ్య, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, మంచికంటి భాస్కర్‌గుప్తా, కాంశెట్టి చంద్రశేఖర్, పాలగుడు వెంకటేశం, దాచేపల్లి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, తడకమల్ల శ్రీనివాస్, కటికం ప్రశాంత్, ఉప్పల కేదార్, మంచికంటి భిక్షమయ్య, నాంపల్లి రమేష్ తదితరులున్నారు.

## రాగవాపురంలో మాన్‌కీ బాత్‌ను వీక్షించిన గూడూరు

*బీబీనగర్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో ఆదివారం శక్తి కేంద్రం మాన్ కి బాత్ కార్యక్రమ ఇంచార్జీ, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా బీబీనగర్ మండల బిజెపి అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుయ పక్కీరు రాజేందర్‌రెడ్డి, సర్పంచు రక్తని కృష్ణ, ఉప సర్పంచు అంబటి చంద్రయ్య, శక్తి కేంద్ర ఇంచార్జీ బూజ సంతోష్, ఆంజనేయులు, వార్డు సభ్యులు మల్లేశం, రమేష్, భాస్కర్‌రెడ్డి, పాండు, కుమార్, వెంకటస్వామి, మహేష్, పురుషోత్తం, వెంకటేష్, మహేష్, సంజీవ, వెంకటేశం, అజయ్ తదితరులున్నారు.

## బిపిఎల్ కప్ గెలుచుకున్న సన్ రైసర్

*బీబీనగర్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)*



బీబీనగర్ పట్టణంలో యువకులందరు సంఘటితమై ఏర్పాటు చేసిన బిపిఎల్ 14 టీంలతో గత రెండు వారాలుగా కొనసాగుతున్న క్రికెట్ మ్యాచ్‌లు నేడు సన్ రైసర్,స్ట్రైకర్స్ ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మొదటగా బ్యాటింగ్ చేసిన స్ట్రైకర్స్ 83 పరుగులు చేయగా, 84 పరుగుల లక్ష్య సాధనతో బ్యాటింగ్‌కు దిగిన సన్ రైసర్ జట్టు 12 ఓవర్లల్లోనే లక్ష్య సాధన చేసి బిపిఎల్ కప్‌ను గెలుచుకుంది. గెలుపొందిన టీంకు బిపిఎల్ కప్‌ను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు యువకుల మధ్య ఐక్యతను పెంపొందించి, భవిష్యత్తులో ఎదగడానికి ప్రణాళికల రూపకల్పనలో ఏ విధంగా నడుచుకోవాలో నేర్పిస్తుందన్నారు. గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించి గెలుపు కోసం పాటుపడాలన్నారు.

## అకాల వర్షం..తడిసిన ధాన్యం

*శాలిగౌరారం 30 (ప్రభాతవార్త)*



మండలంలో ఆదివారం ఉరుముల మెరుపులతో మోస్తారు నుంచి అతి భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. మండలంలో ఏర్పాటు చేసిన ఐకెపి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పడిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. మండలంలో భారీ వర్షానికి చెట్లు కూలిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మల్లన్న స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా ఆదివారం నిర్వహించారు. ఉదయం ఆలయ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలను సమరిపంచారు. అనంతరం ఎదుర్కోలు కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనతరం వేద పండితుల మంత్రోత్సవాల మధ్య, ఒగ్గు కళాకారుల వాయిద్యాలతో స్వామి వారి కల్యాణ వేడుకలను కడు కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో యాదవ కులస్తులు, ప్రజలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మాన్‌కీ బాత్ వీక్షించిన శక్తి కేంద్రాల నాయకులు

*చౌటుప్పల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్‌లోని 11వ వార్డులో బిజెపి శకిత కేంద్ర బూత్ పరిధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్‌కీ బాత్ ప్రసంగం వందో ఎపిసోడ్ కార్యక్రమాన్ని బిజెపి కార్యకర్తలతో కలిసి కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు వీక్షించారు. ఈ కార్య క్రమంలో బూత్ నెం.30,32,33,39ల పరిధిలోని శక్తి కేంద్రాల ఇంచార్జీలు, కార్యకర్తలు గోశిక భావనారుషి, గోశిక ధనుంజయ్య, గోశిక భిక్షపతి, వనం ధనుంజయ్య, నోముల రఘునాథ్, జిల్లా నారాయణ, పోలోజు వెంకటాచారి, గోశిక మురలి, గోశిక నరహరి, బడుగు ప్రభాకర్, బడుగు అంజయ్య, చంద్రయ్య, పోలోజు నరసింహాచారి, పేరెపల్లి లింగస్వామి తదితరులున్నారు. అదే విధంగా లింగోజిగూడెంలో ప్రధాని మాన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకరయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు వీక్షించారు.

# చందుర్తిలో కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

చందుర్తి, ప్రభాతవార్త :



ఉతమ ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఆదివారం నిరవధిక సమ్మె చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం ముందు చందుర్తి, రుద్రంగి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. తమను రెగ్యూలర్ చేయడంతో పాటు నాలుగు సంవత్సరాల సర్వీసును కలపాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి సందీప్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో రుద్రంగి మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, చందుర్తి రుద్రంగి మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు. ఆదివారంతో సమ్మె మూడవ రోజుకు చేరింది. పంచాయతీ కార్యదర్శుల సమ్మెతో గ్రామపంచాయతీలో కార్యక్రమాలు స్తంభించాయి.

## బండపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ జలగం కిషన్‌రావు, డైరెక్టర్ తిరుపతిరెడ్డి, నాయకులు న్యాత జార్జ్, ఏనుగుల లచ్చిరెడ్డి, మామిడి రాములు, జలపతిరెడ్డి, సింగిల్విండో సిఈవో శ్రీవర్ధన్ రైతులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఓ.కు ఘనంగా వీడ్కోలు సభ

మందమర్రి, ప్రభాతవార్త




మందమర్రి ఏరియా ఏఎస్‌వో బండారి ఓదేలు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సిఎంవోఏఐ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జియం జి.మోహన్ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా సేఫ్టి జియం జాన్ ఆనంద్, సిఎంవోఏఐ సంఘం సెక్రటరి పైడి ఈశ్వర్, మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రి జియం మాట్లాడుతూ మందమర్రి ఏరియాకు ఏఎస్‌వోగా ఓదేలు ఎనలేని కృషి చేశాడని అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సూపర్ బజార్ ఏరియాలోగల వాసవి కన్యక పరమేశ్వరి దేవి ఆలయం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం వాసవి కన్యకపరమేశ్వరి దేవి భక్తితో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరు ఊరేంగిపు సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లబ్దుల్ అజీజ్, సమన్వయకర్త గాండ్ల సమ్మయ్య, మాజీ జెడ్పీటీసి కోఆప్షన్ సభ్యులు సుదర్శన్‌గౌడ్, మందమర్రి మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఎల్లంకి సత్తయ్య, ఎల్లంకి భీమయ్య, సంఘసభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## గౌరవ వేతన సాధనకు తరలిన రేషన్ డీలర్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త :



రేషన్ డీలర్లకు గౌరవ వేతనం కల్పించాలని కోరుతూ గంభీరావుపేట మండల రేషన్ డీలర్లు ఆదివారం కరీంనగర్‌కు తరలివెళ్లారు. గౌరవ వేతన సాధనకై ఉమ్మడి జిల్లా కేంద్రంలో తలపెట్టిన సాధనసభకు మండలానికి చెందిన 25 మంది రేషన్ డీలర్లు తరలివెళ్లారు. గౌరవ వేతనం కల్పించాలని అదేవిధంగా రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి జిల్లా కేంద్రంలో గౌరవ వేతన సభ నిర్వహించినట్లు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు పురం రాజేశ్వరరావు తెలిపారు. మండలానికి చెందిన రేషన్ డీలర్లు బాలకిషన్, లక్కిరెడ్డి, కృష్ణారెడ్డి, చిట్టంపల్లి అంజయ్య, మల్లవ్వ, గోపాల్ ఎల్లయ్య, సికిందర్‌లతో పాటు పలువురు రేషన్ డీలర్లు తరలివెళ్లిన వారిలో పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 37 సంవత్సరాల క్రితం కలిసి చదివిన 1985-86 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు 50 మంది ఒకేచోట ఇల్లందకుంట పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో చదివిన రోజులలోని తీపి జ్ఞాపకాలను, ఆడిన ఆటలను పాడిన పాటలను, ఉపాధ్యాయులతో తిన్న దెబ్బలు, చిలిపి పనులు, పోటీ చదువుల గూర్చి నెమరువేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న తమ గురువులు కొమ్మర దేవేందర్ రెడ్డి, సుఖదేవ్, రామాచార్యులు, విద్యాసాగర్ రెడ్డి లను శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు గురువులు మాకు నేర్పిన క్రమశిక్షణ ఈనాడు మేము ఉన్నత హోదాలో ఉండుటకు దోహద పడిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గురువులు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన పూర్వవిద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సధాకర్‌రెడ్డి, పైడిపల్లి చంద్రమోహన్, దార గట్టు స్వామి, వీరస్వామి, రావుల రాజేశం, సామ్యూల్, అరుణ, శారద, వరూధిని, పద్మారాణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుతో గొర్ల కాపరి మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన జంగం కొమురయ్య అనే గొర్ల కాపరి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.ఆదివారం ఆకాల వర్షానికి గొర్ల మేపడానికి వెళ్లిన కొమురయ్య పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు,కుమార్తె ఉన్నారు. ఇంటిపెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.




## రైతుల శ్రేయస్సు కోసం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల జమున, ఉపసర్పంచ్ పర్శరాములు, ప్యాక్స్ డైరెక్టర్లు నగరం శోభా శంకర్, రవి, వార్డు సభ్యులు దువ్వ నాగవ్వ, లక్ష్మీరాజం, దావ రమేష్ , బోడపట్ల కుంటయ్య, ఎల్ల విజయ, నాయకులు మోత్కుపల్లి జలంధర్, దేశమేని శ్రీనివాస్, ఆవారి మనోహర్, పల్లికొండ శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

**-మాజీ ఎమ్మెల్సీ, ఎఐసిసి సభ్యులు**

**కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**-అంబలి పంపిణి కేంద్రాలు ప్రారంభం**

నస్పూర్, ప్రభాతవార్త



రాజకీయాలకు అతీతంగా కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్సీ,ఏఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ స్పష్టం చేశారు. ఆదివారం కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజల వేసవి తాపం తీర్చేందుకు మంచిర్యాల ఐబి చౌరస్తా, ఆర్టీసి బస్టాండ్ ముందు నస్పూర్ పట్టణంలో సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద అంబలి పంపిణి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణి కేంద్రాలలో అంబలితో పాటు ఇంట్లో తయారు చేసిన మామిడి కాయ పచ్చడి పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. వేసవిలో అంబలి తాగడం వల్ల ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు తెలిపారు. నిరంతరం ప్రజలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తునే ఉంటామని, పబ్లిసిటి కోసం మాత్రం పరితపించమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి సహాయ సహకారాలతో బెల్లంపల్లి తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో స్థానిక కౌంట చౌరస్తా వద్ద అల్పాహారం పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్పాహారం పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# ప్రజాహితమే లక్ష్యంగా పని చేసే వారంతా జర్నలిస్టులే

**- డిజెఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రజాహితమే లక్ష్యంగా పని చేసే వారంతా జర్నలిస్టులేనని డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణా రెడ్డి అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి దార మధు సమక్షంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా డిజెఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ అక్షర యోధులకు చిన్న పెద్ద తారతమ్యం లేదని చాటిచెబుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన ప్రగతి శీల పాత్రికేయ ఐక్య కూటమే డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసే చిన్న, మధ్య శ్రేణి, పెద్ద పత్రికలతోపాటు యూట్యూబ్ న్యూస్ ఛానెల్లు, వెబ్, డిజిటల్ మీడియా ప్రతినిధులంతా జర్నలిస్టులుగా గుర్తించి వారందరికీ అన్నిప్రభుత్వ రాయితీలు, సంక్షేమ పథకాలు అందించాలని డిజెఎఫ్ ప్రధాన లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా డిజిటల్,




వెబ్ మీడియాలతోపాటు చిన్న, మధ్య శ్రేణి పత్రికల్లో పని చేసే అక్షర సైనికులందరికీ అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే ఆశయంతో డిజెఎఫ్ జాతీయ స్థాయిలో అక్షర పోరాటం చేస్తోందని అన్నారు. జర్నలిస్టులందరికీ వారి కుటుంబ సభ్యులతోపాటు ఉచిత కార్పొరేట్ వైద్యం, వారి పిల్లలకు ఉచిత కార్పొరేట్ విద్య అందించాలని, జర్నలిస్టులకు కుటుంబ సభ్యులతోపాటు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, పాత్రికేయులందరికీ న్యూస్ స్టూడియోలు, ప్రింటింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవడానికి వడ్డీలేని రూ.10లక్షల నుంచి రూ.50లక్షల వరకు సబ్సిడీ రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వృత్తిలో భాగంగా మరణిస్తే వారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే 10 ఏళ్లతో కూడిన కారాగార శిక్ష విధించాలని అన్నారు. జర్నలిస్టులకు శాసన మండలిలో సభ్యుడు తప్పక ఉండేలా చూడాలన్నారు. జర్నలిస్టుల అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో అక్రిడేషన్ అనే నిబంధనను పూర్తి ఎత్తివేసి అర్హులైన జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం డిజెఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షులుగా సబితం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఇంజం సాంబ శివ రావులను నియమించినట్లు ప్రకటించారు. పూర్తి స్థాయి కమిటీ త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో డిజెఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు వెంకట్ మోటపలుకుల, పిఆర్ఓ సిద్దు బాతరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ జాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంతం యాదగిరి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య, మహర్షి, సభ్యులు కల్లెపల్లి సతీష్, ఆరెపల్లి శ్రీదేవి, సూర్యకుమారి, ప్రదీప్, సమీర్, జైపాల్, కుమార్ తదితరులున్నారు.

# మనువాదాన్ని తరిమికొట్టేందుకు ప్రజాస్వామ్య వాదులందరూ ఏకం కావాలి

**- భారత్ బచావో జాతీయ నాయకులు గాదె ఇన్నయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దేశంలో సామ్రాజ్యవాదులు చొరవడిన కారణంగా కులతత్వం, మతత్వం, పాసిజం పెరిగిపోయి దేశం ప్రమాదంలో ఉందని, దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఆసన్నమైందని, అందుకు భారత్ బచావో కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని భారత్ బచావో జాతీయ కమిటీ నాయకులు గాదె ఇన్నయ్య పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్ద కలువలలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు. భూమిలో ఏ పంట సాగు చేయాలో వారే నిర్ణయించే పరిస్థితులు వచ్చాయని అన్నారు. దేశాన్ని కాపాడుకునేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపిలోని హిందుత్వ మనువాదాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మనుస్మృతిని వ్యతిరేకించాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కమిటీ 26 మందితో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సోమయ్య, భారత పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాదన కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఓదెల జడ్పిటిసి సభ్యులు గంట రాములు, బిఎస్పి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉషా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ముంజం హరీష్ కుటుంబానికి రూ.7.50లక్షలు అందజేసిన కమిటీ

**- సబ్ కాంట్రాక్టర్లు అందజేసిన ఎక్స్‌గ్రేషియా ఇది**

**- మరో 7.50లక్షలు తర్వాత ఇవ్వాలని నిర్ణయం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధిత మృతుడు ముంజం హరీష్ కుటుంబానికి శనివారం నాడు 7.50లక్షల రూపాయలు అందజేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియా చేసిన మోసానికి ముంజం హరీష్ 2022 ఆగస్టు 27వ తేదీన కమాన్‌పూర్ ఏరియాలో బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన విషయం విధితమే. ఆ తరువాత గోదావరిఖనిలో ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సహాయార్థం అఖిల పక్షం కమిటీని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ నియమించారు. ఆ కమిటీ ముంజం హరీష్ కుటుంబానికి 29లక్షల రూపాయల ఆర్థిక సహాయంతోపాటు ఆయన భార్యకు ఉద్యోగం, తదితర హామీ చేస్తామని చెప్పారు. కానీ ఈ 29 లక్షల రూపాయలు ఇప్పటి వరకు పూర్తి కాలేదు. అసలు చనిపోయిన హరీష్ 7లక్షల రూపాయలు ఇచ్చినవి కాగా, ఆయన దగ్గర వసూలు చేసిన దళారుల నుంచి 7లక్షల రూపాయలు వసూలు చేసి 14లక్షల రూపాయలు ఇప్పటి వరకు అందజేశారు. మిగిలిన 15లక్షల రూపాయలకు గాను 7.50లక్షల రూపాయలు శనివారం ఇచ్చారు. మిగిలిన మరో 7.50లక్షల రూపాయలు కేసు పూర్తయ్యే నాటికి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ముంజం హరీష్ కుటుంబానికి సబ్ కాంట్రాక్టర్ల ద్వారా ఇప్పించిన మొత్తం ఇదే అని చెప్పవచ్చు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో కోల్‌కత్తా నగరానికి చెందిన ఫైవ్ స్టార్ లాజిస్టిక్స్ కంపెనీ కాంట్రాక్టర్ నుంచి హైదరాబాద్‌కు చెందిన మెయిన్ కాంట్రాక్టర్ నుంచి సబ్ కాంట్రాక్ట్ గోదావరిఖని ప్రాంతానికి చెందిన ఇద్దరు టిఆర్ఎస్-బిఆర్ఎస్ నాయకులు మోహన్ గౌడ్, గుండు రాజు అనే ఇద్దరు నాయకులు సబ్ కాంట్రాక్ట్ పొందిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు సబ్ కాంట్రాక్టర్ల ద్వారా ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల కుంభకోణం జరిగిన నేపథ్యంలోనే కాంట్రాక్టు కార్మికునిగా పని చేసిన ముంజం హరీష్ ఆ ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగం నుంచి తొలగించాక డబ్బులు పోయిన బాధలో ఏ ఆధారం లేదని నిరాశ చెందిన ముంజం హరీష్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు అప్పుడు సదరు సబ్ కాంట్రాక్టర్లు ఆయన దగ్గర డబ్బులు వసూలు చేసిన మరో ఇద్దరిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు పూర్తయిన తరువాత మిగిలిన డబ్బులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులలో ఆత్మహత్య చేసుకున్నాక తర్వాత కూడా బాధితులకు సబ్ కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు ఇప్పించడంలో జాప్యం జరగడాన్ని ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

**- వేలాదిగా పాల్గొని తిలకించిన భక్తులు**

**- టిటిడి ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహణ**

**- భక్తులకు 20వేల తిరుపతి లడ్డూలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తిరుమల తిరుపతి దేవ స్థానం వారిచే పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం



సాయంత్రం 5గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానం కల్యాణానికి వేదికగా మారింది. తిరుమల తిరుపతి దేవస్థానం వారి అర్చక బృందంచే తిరుమల నుంచి తీసుకు వచ్చి ఉత్సవ మూర్తులకు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ అలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామివారి కల్యాణం కోసం బెంగళూర్ నుంచి ప్రత్యేకంగా పలు రకాల పుష్పాలు, గజమాలలు, తాయారు బిట్లు, మార్పుడు మాలలు తీసుకు వచ్చారు. ఈ మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ ఎమ్మెల్యే తిరుపతి నుంచి 20వేల లడ్డూలను పంపిణీ చేశారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణకు ఏర్పాట్లు చేశారు. కల్యాణం వద్ద భారీ ఏర్పాటు చేపట్టారు. కల్యాణోత్సవం కోసం మైదానంలో జర్మన్ హాంగర్స్‌తో రెయిన్ ప్రూఫ్ వేదిక ఏర్పాటు చేశారు. కల్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తులు సతీసమేతంగా కూర్చునేందుకు ఏర్పాటు చేశారు. వెంకటస్వామి స్వామి కల్యాణం కోసం ప్రత్యేక మండపం ఏర్పాటు చేశారు. శ్రీవారి కల్యాణం ప్రతీ ఒక్కరూ వీక్షించే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మైదానంలో టవర్ లైటింగ్‌తోపాటు సౌండ్ సిస్టం ఏర్పాటు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది




కలగకుండా బ్యారీ కేడింగ్ ఏర్పాటు చేశారు. మంచినీటి వసతితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించారు. అయితే స్వామివారి కల్యాణం సమయంలో వర్షం కారణంగా కొంత అంతరాయం ఏర్పడినప్పటికీ అంతా సజావుగానే సాగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్వామివారిని వేడుకున్నారు. నియోజక వర్గ ప్రజలకు మరింత సేవ అందించే అవకాశం తనకు మరోసారి కల్పించాలని కోరుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- తరుగుపేరుతో కోత పెడితే సహించేది లేదు**

**- కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించటానికి వచ్చే రైతులకు అన్నివిధాలుగా సౌకర్యాలు ప్రభుత్వం కలి ్పంచాలని తరుగుపేరుతో రైతుల వద్దధాన్యం కోతవిధిస్తే తాము సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కన్నాల, మంథని పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరితాలు మిషన్‌ను ఏర్పాటు చేయాలని అదేవిధంగా రైతులకు సరిపడ టార్పలిన్లు సిద్దంగా ఉంచాలన్నారు. ప్రస్తుతం ఆకాల వర్షాలు కురుస్తుండటంతో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసిపోతుందన్నారు. తడిసిన దాన్యాన్ని, రంగుమారిన ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. అదేవిధంగా గతంలో లాగా కొనుగోలు కేంద్రాల్లో తరుగుపేరుతో రైతుల వద్ద ధాన్యాన్ని కోతపెడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ పరంగా రైతులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మంచినీటి వసతితో పాటు ఎండవేడిమి తట్టుకోవటానికి చలువపందిళ్లు గాని టెంట్లు గాని ఏర్పాటు



చేయాలన్నారు. అదేవిధంగా హమాలీలను అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే డబ్బులు జమ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు. ఆయన వెంట తోకల మల్లేశ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆర్జీ 3 నుండి టిజిబికెఎస్ నాయకులకు శ్రమశక్తి అవార్డులు

**- శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**

రామగిరి - ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానం చేసే శ్రమశక్తి అవార్డులకు ఆర్జీ 3 పరిధిలోని టిజిబికెఎస్ కు చెందిన ముగ్గురు ముఖ్యనాయకులు ఎంపిక కావటం పట్ల బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మేడేను పురస్కరించుకుని మే 1న అందించే ఈ శ్రమశక్తి అవార్డుకు టిజిబికె ఉపాధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య, రెసిడెన్షియల్ కమిటీ సభ్యుడు ఎల్లంకి రామారావు, బ్రాంచి కార్యదర్శి జక్కుల







దామోదర్‌లకు ఈ అవార్డు దక్కింది. రవీంద్రబారతిలో ఉదయం 10గంటలకు ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి వీరికి అవార్డును ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ తమకు ఈ అవార్డు రావటానికి సహకరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధుతో పాటు కార్మిక సంఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ప్రతిష్టాత్మకమైన శ్రమశక్తి అవార్డును అందుకోబోతున్న ముగ్గురు టిజిబికెఎస్ నాయకులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్,, జడ్పీటీసీ మేదరబోయిన శారదకుమార్‌యాదవ్, సర్పంచ్‌లు అల్లం పద్మ తిరుపతి, పల్లె ప్రతిమ పివిరావు, ఎంపిటిసి రాజసంపత్, మండలపార్టీ అధ ్యక్షుడు శంకేసి రవిందర్‌లు అభినందించారు.

# మంథనిలో వైభవంగా వాసవిమాత జయంతి వేడుకలు

**- ఆకట్టుకున్న శోభయాత్ర**

మంథని - ప్రభాతవార్త



శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారి జయంతి వేడుకలను భక్తులు వైభవంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గత నెల రోజులుగా నిత్యం రాత్రి 3గంటల నుండి ప్రత్యేక భజన కార్యక్రమాలను నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో గర్భాలయంలో మూలమూర్తికి, ఉత్సవ మూర్తికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారికి శాస్త్రోకంగా హోమం నిర్వహించి పూర్ణాహుతి ఇచ్చారు. అనతరం అమ్మవారికి ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంలో అమ్మవారి ఉత్సవవిగ్రహాన్ని పట్టణ పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త :

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహో త్సవం ఆదివారం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోత్సవాలతో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం జరిపిం చారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్దలతో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కట్నా కానుకలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హన్మాండ్లు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈరబోయిన రమేష్‌లతో పాటు పలువురు నాయకులు ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు వేకువ జామునే పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు జరిపారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.

# వీధి కుక్కల స్వైర విహారం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం మల్లుపల్లి నాగంపేట సముద్రలింగాపూర్ గ్రామల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా కుక్కలు దారి వెంబడి పరిగెత్తడంతో ప్రజలు బెంబెలెత్తుతున్నారు. కాలి నడకన వెళ్లే ప్రజలను మరియు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వ్యక్తులను కుక్కలు వెంబడించడంతో ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీధి కుక్కల విహారంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. కుక్కల బెడద నుండి రక్షించాలనిపలుమార్లు విన్నవించినా తమకేమీ పట్టనట్లుగా ఆయా గ్రామపంచాయతీ పాలకవర్గం వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణం గ్రామంలో నెలకొన్న వీధి కుక్కల బెడద నుండి రక్షించాలని ప్రాంత ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# పోచమ్మవాగుపై వంతెన నిర్మాణానికి స్థల పరిశీలన

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని ధర్మారం గ్రామశివారులో ఉన్న పోచమ్మవాగుపైన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు కాగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు శంకుస్థాపన కోసం మండల బిఆర్ఎస్ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనో ్న సంవత్సరాల నుండి ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ వంతెన నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని ఈ వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయటంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ వంతెనతో పాటు ధర్మారం నుండి రామకృష్ణాపూర్ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు ఆయన తెలిపారు. ధర్మారం గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడే వంతెనతో పాటు రోడు ్డనిర్మాణానికి నిధులు మంజూరు చేయటం పట్ల ధర్మారం గ్రామ ప్రజలు జడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్దార్థి రవి, మాజీ సర ్పంచ్ అంభీరు బాపు, బిఆర్ఎస్ నాయకుడు ముత్యాల లింగయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాదనోత్సవాలు

మంథని - ప్రభాతవార్త



వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధనోత్సవాలను ఆదివారం మంథని పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామునుండి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించి అన్నదానం చేశారు. రాత్రి భజనకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ గర్రెపల్లి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి మోదుపురం విజయ్‌కుమార్, నాంపల్లి రమేశ్, పురుషోత్తం, తంగళ్లపల్లి మధూకర్, గుండోజు ప్రవీణ్‌కుమార్, సిరికొండ నాగన్న, వంగల తిరుమలేశ్, జంభోజు సమ్మయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదివారం వాసవి కన్యకపరమేశ్వరి జయంతి సంద ర్భంగా వైశ్యభవన్‌లో ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు శతకలశ పూజ, అభిషేకం, శ్రీ చక్ర చతుష్యష్టి ఉపచరణ పూజ నిర్వహించారు. 10.30గంటల నుండి 11.30నిమిషాల వరకు పుష్పర్చన, కుంకుమార్చన, మంగళ హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ, 12.గంటలకు మహా ప్రసాదం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 7.30 నిమిషాలకు శోభ యత్రను ఘనంగా నిర్వహించారు. సుహాసినులు మంగళ హారతు లతో, కోలహాటలతో శోభయత్రను వైశ్యభవన్ నుండి పెద్దబజార్, వెంకటేశ్వర అలయం, గాంధిచౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా వైశ్యభవన్ వరకు యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ రాజురి వాసుదేవరాయులు, వైశ్యభవన్ సంఘం అధ్యక్షుడు కటుకం సత్తయ్య, మహిళ అధ్యక్షురాలు వాణి, అంజలి, భారతి, రాణి, పుష్పలత, శారద, లక్ష్మి, భవ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోతలింగరాజు విగ్రహ ప్రతిష్ట

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండలంలోని గంగిపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయం ఆవరణలో నూతనంగా పోతలింగ రాజు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ పత్రిష్టాపనలో భాగంగా గ్రామస్తులు బోనాలు చేపట్టి ర్యాలీగా దేవాలయంకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసం శాలినిసాగర్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, ఎంపీటీసీ చలిగంటి సంపత్, సహకార సంఘం డైరెక్టర్ వాల అంజిత్‌రావు, డీఎస్పీ బొంపెల్లి తిరుపతి, వార్డు సభ్యులు మూల కరుణాకర్‌కళావతి, రావుల పెద్ద రవి, రమేష్, కరుణాకర్, అంజన్న, రమేష్ కొమురెల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పంచామృతాలతో పాటు వివిధ రకాల పనులతో అమ్మవారికి అభిషేకాలు చేశారు. విఘ్నేశ్వరునికి మారుడు ఏకబిల్వంతో గరికతో ప్రత్యేక పూజలు చేశారు. వాసవి మాతకు ఒడి బియ్యం చీర సారె కట్న కానుకలు సమర్పించి అమ్మవారిని ప్రార్థించారు. మహిళలు మంగళహారతులు పాడారు. భక్తులు భజనలు కీర్తనలతో అమ్మవారిని ప్రార్థించారు. లోకాన్ని ఏలే తల్లి చల్లని చూపులతో ప్రజలందరినీ సుభిక్షంగా కాపాడాలని భక్తులు ప్రార్థించారు. అర్చక పూజారి అంబరీష్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు యాంసాని రాఘవులు కోలేటి అశోక్, ఎంపీటీసీ సదానందం, వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

## మన్ కి బాత్ వీక్షించిన బిజెపి శ్రేణులు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**



భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమం సందర్భాన్ని పురస్కరించుకోని 59వ డివిజన్ సుష్మా స్వరాజ్ చౌరస్తాలో ఆదివారం ఉదయం 11 గంటలకు మన్ కి బాత్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని తిలకించే విధంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బిజేపీ శ్రేణులు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ప్రజలతో మమేకం కావడానికి, కేంద్ర ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడానికి, ప్రజల నుండి సలహాలు, సూచనలు స్వీకరించడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన మన్ కి బాత్ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. దేశంలోనే ప్రప్రధమంగా ప్రధాని మోడీ ఇలాంటి కార్యక్రమం ద్వారా దేశ సమగ్ర విషయాలను పాలనాపరంగా తీసుకుంటున్న నిర్ణయాలను, దేశ సంస్కృతి, సాంప్రదాయాలను, విశిష్టతలను, అద్భుత విషయాలను ప్రజలకు తెలియజేయడానికి, ప్రజల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకునే విధంగా ప్రధాని మోడీ చేపట్టిన మన్ కి బాత్ ప్రోగ్రాం అందరి ఆధారభిమానాలతో విజయవంతంగా కొనసాగడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ అధ్యక్షులు నరహర లక్ష్మారెడ్డి, కార్యదర్శి పబ్బాల ఆంజనేయులు, మామిడి రమేష్, నాయకులు దయ్యాల అశోక్‌కుమార్, వొళ్ళెం సంజీవ్‌కుమార్, పర్కాల ఆంజనేయులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లిబోనాలు



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాలను గౌడ కులస్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. గౌడ కులస్థులు రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మించుకుని సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి రోజు గౌడ కులస్థులు డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్స్‌తో మహిళలు పెద్ద సంఖ్యలో పోచమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల మహిళలు, పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ లో బిజెపి నేతలు



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం 86వ బూత్ అధ్యక్షులు నారాయణ దాసు, సాయినాథ్ ఆధ్వర్యంలో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి నర్సింహ రాజు, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మారం తిరుపతి రెడ్డి, సర్పంచ్ విజయ శ్రీనివాస్ శ్రీనివాస్, శ్రీనాథ్, గోపినాథ్, సదానందం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో వడగండ్ల వాన..

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వడగండ్ల వాన కురిసింది. మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్, రామ్నపేట, మల్యాల, ఆశిరెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో రాళ్లవాన కురిసింది. వరిపంటలతో పాటు నువ్వుల పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో చేతికందిన పంట నేలపాలు కావడంతో రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరారు.

## నూతన దేవాలయాలకు భూమి పూజ

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



మండలంలోని మోట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శివాలయం, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాలకు వేద పండితులు మంత్రోత్సవాల మధ్య ఆదివారం శంకుస్థాపన, భూమి పూజ నిర్వహించారు. గ్రామంలో మహిళలు గ్రామస్థులు శోభాయాత్ర నిర్వహించారు. అభిషేకాలు, హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాలకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన వేడుకల్లో ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అతిధులను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలవాలతో సత్కరించారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోనె శ్యామ్, ఎంపీటీసీ కౌసల్య, అర్చకులు దుద్దిల్ల మనోహర్ అవదాని, నిట్టూరి సతీష్‌శర్మ, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ దొమ్మటి రవి, మాజీ సర్పంచులు తులా మనోహర్‌రావు, ముద్దసాని రాజయ్య, ఉపసర్పంచ్ మల్లేష్, జంగా ప్రభాకర్‌రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్‌కి ప్రిపేర్ అవుతున్న యువతకు బుక్స్ అందించిన బొద్దుల



**ఎలిగేడు, ప్రభాతవార్త :**
జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన యువకులు గ్రూప్స్‌కి ప్రిపేర్ అయి ఉద్యోగం సాధించేందుకు బుక్స్ మెటీరియల్ లేక ఇబ్బంది పడుతుండడంతో తమ సహచరుల ద్వారా కేసీఆర్ సేవాదలం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కలిసి బుక్స్ అంది ఇవ్వాలని కోరగా వెంటనే స్పందించిన లక్ష్మణ్ బుక్స్‌ను అందించాడు. బుక్స్ అందించిన బొద్దులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నల్లాల కనకరాజు, కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతర్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, సంభోజి శంకరయ్య, నల్లాల మల్లయ్య, శ్రీనివాస్, అమర్‌గాని సంపత్‌లు పాల్గొన్నారు.

## అకాల వర్షం అపార నష్టం

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. గంగారంలో ఉన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించి వారం రోజులు గడుస్తున్న కాంటాలు ప్రారంభం కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి రైతుకు ఆపార నష్టం కలుగుతుందని ఆవేదన చేందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని త్వరితగతిన కాంటాలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. అలాగే ఈదురుగాలులకు గంగారం గ్రామపంచాయతీ, ఉషన్నపల్లి గ్రామానికి చెందిన ముత్యాల కుమార్ ఇంటిపై విద్యుత్ స్థంభాలు దెబ్బతిని విద్యుత్ వైర్లు ఇంటి పైపడి పాక్షికంగా ఇంటిపై కప్పు రేకులు పగిలిపోయాయి.

## నూతన సచివాలయంలో మంత్రి కొప్పులను సన్మానించిన జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే విధంగా అద్భుతంగా నిర్మించిన నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నూతన సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన ఛాంబర్‌లో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎమ్మెల్సీ రమణ, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# బొక్కల వాగు నీటిని బొగ్గుల నీరుగా మార్చిన సింగరేణి

**- కలుషిత నీటిలో ప్రాణాలు కోల్పోతున్న జల చరాలు**
**- కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త
మంథని ప్రాంత ప్రజలకు తాగునీరు,





సాగునీటిని అందించే బొక్కలవాగు నేడు సింగరేణి నిర్వాకం మూలంగా అది ఆనవాలు కోల్పోయి పిల్లకాలువగా మారి కలుషిత నీటితో ప్రవహించటంతో దాని పరివాహక ప్రాంతాల ప్రజలు, పశువులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని బొక్కలవాగుపైన ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి స్వచ్ఛమైన నీటిని అందించేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అడ్యాల శివారులోని బొక్కల వాగు పరివాహక ప్రాంతాన్ని ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి అధికారులు వారి అవసారల నేపథ్యంలోల బొక కలవాగును కుదిస్తూ చిన్నదిగా చేయటంతో పాటు ఇదే వాగులోకి సింగరేణి వ్యర్థాలను వదిలేయటం బ్లాస్టింగ్ సమయంలో వచ్చే దుమ్ముధూళీ కూడ దీనిలో కలువటంతో బొక్కలవాగునీరు పూర్తిగా కలుషితంగా మారిపోతుందని ఆయన పేర్కొన్నారు. అడ్యాల, రచ్చపల్లి వద్ద బొక్కలవాగును చిన్న పిల్లకాలువగా మార్చి దాని స్వరూపాన్నే సింగరేణి అధికారులు మార్చివేశారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి బ్లాస్టింగ్ ద్వార ఏర్పడే దుమ్ము, ధూళీ, బొగ్గుతో పాటు వ్యర్థపదార్థాలు నేరుగా బొక్కలవాగులోకి చేరటంతో వాగులోని నీరు నల్లరంగులోకి మారిపోతుందని ఈ నీటిని తాగే పశువులు అనే రోగాల బారిన పడతుండగా, నీటిలోని జలచరాలు చనిపోతునా న్నయని ఆయన తెలిపారు. అడ్యాల నుండి మల్లేపల్లి వరకు ఉన్న గ్రామాల ప్రజలు ఈ బొక్కలవాగునీటిని తాగటంతోపాటు ఇతరాత్ర అవసరాలకు ఈనీటినే ఉపయోగిస్తారని దీనితో ప్రజలు అనారోగ్యపాలవుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా సింగరేణి ద్వార కలుషితం అవుతున్న బొక్కలవాగు నీరు కన్నాల ప్రాజెక్టుకు చేరటంతో ఈ ప్రాజెక్టు కింద ఉన్న దాదాపు 9 చెరువులకు కలుషితమైన నీరు చేరుతుందని వీటికి కింద 3వేల ఎకరాలమేరకు రైతుల ఆయకట్టు ఉందని ఆయన తెలిపారు. ఇదే కలుషితమైన నీటితో వ్యవసాయానికి ఉపయోగించటంతో పంటదిగుబడి తక్కువ రావటంతోపాటు పంటలకు వివిధ రకాల తెగుళ్ల వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కన్నాల ప్రాజెక్టు వద్ద నీరునిలిచి ఉండటంతో ఈ నీటిలోని జలజరాలు చనిపోతుండటంతో వాటి మూలంగా విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందని ఆయన తెలిపారు. మంథని పట్టణ శివారులో ఉన్న బొక్కలబాగు చెక్‌డ్యాం వద్ద చేపలుసైతం వాటికవే చనిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనిపైన ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి సింగరేణి బ్లాస్టింగ్ వ్యర్థాలు, బొగ్గ ధూళిని బొక్కలవాగులోకి చేరకుండా తగిన విధంగా చూడాలని అదేవిధంగా అడ్యాలవద్ద పిల్లకాలువగా మారిన బొక్కలవాగును వెడల్పు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమస్యపైన త్వరలో బొక్కలవాగు పరివాహక రైతులతో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట రైతులు అయిలి ప్రసాద్, తోకల మల్లేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మెరుగైన వేతన ఒప్పందం కోసం బిఎంఎస్ కృషి

**- బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.
మెరుగైన వేతన ఒప్పందం కోసం బిఎంఎస్ కృషి చేస్తుందని బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కార్యవర్గ సమావేశం గోదావరిఖని మార్కండేయకాలనీలోని విశ్వహిందూ పరిషత్ భవన్‌లో ఆదివారం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 11వ వేతన సవరణ



ఒప్పందం సమావేశాలలో శరవేగంగా ముందుకు సాగిన చర్చలు పురోగతిని కొన్ని సంఘాలు కుట్రపూరితమైన ఆలోచన విధానంతో చేయడం మూలంగా జాప్యం జరుగుతున్న మాట వాస్తవమని అన్నారు. తదుపరి సమావేశంలో మెరుగైన అలవెన్స్‌లు, మౌలిక సదుపాయాలు, సామాజిక భద్రత, బొగ్గు గని కార్మికులకు కల్పించేందుకు తాము కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో నాయకులు టిఎస్.పవన్ కుమార్, మాధవ నాయక్, మండ రమాకాంత్, పులి రాజారెడ్డి, పేరం రమేష్, పొన్నమనేని వేణుగోపాల్ రావు, వై.సారంగపాణి, ఆకుల హరీశ్, సాయవేణి సతీష్, శ్రీనివాస రావు, ఊరగొండ తిరుపతి తదితరులున్నారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా అపర్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.
సుల్తానాబాద్ మున్సిపాలిటీకి చెందిన పల్లా అపర్ణ సురేష్ పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలుగా నియమితులయ్యారు. అదే విధంగా జిల్లా కార్యదర్శిగా వొజ్జల పద్మ సదానందం నియమితులయ్యారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగల వెంకట్ నారాయణ, సెక్రటరీ లింగమూర్తి, కోశాధికారి సదానందం, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఈసి మెంబర్ మొగిల్లిపల్లి క్రిష్ణమూర్తి, పెద్దపల్లి ఆర్యవైశ్య సంఘం ఎన్నికల కన్వీనర్ కొమురవెల్లి రాజేందర్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు పెద్ది వెంకటేష్, కార్యదర్శి బజ్జూరి హరీష్, కోశాధికారి గుండ సాయి క్రిష్ణ, జిల్లాకు చెందిన పలువురు ఆర్యవైశ్య సంఘం నేతలు, పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికకు సహకరించిన ఆర్యవైశ్య సంఘం నాయకులకు పల్లా అపర్ణ సురేష్, పద్మ సదానందంలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం పెద్దల సహకారంతో త్వరలోనే పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తమపై ఉన్న అభిమానంతో తమకు బాధ్యతలు ఇచ్చిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అన్నారు.






## సచివాలయంలో కార్యాలయంను ప్రారంభించిన మంత్రి

గోదావరిఖని, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లో నూతన సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన తన కార్యాలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు.

## చండీ యాగం నిర్వహించిన కార్పొరేటర్ దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని జవహర్‌నగర్‌లోని జయ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్, సంతోష్ రావు దంపతులు చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగం చేపట్టిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం ప్రజలను చల్లంగా చూడాలని ఈ సందర్భంగా వారు వేడుకున్నారు.

## మేడే వేడుకలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో నేడు గోదావరిఖని మేదర్‌బస్తీలోని పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ లేబర్ పార్టీ కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అన్ని కార్మిక వర్గాల వారు మేడే వేడుకల్లో పాల్గొనాలని ఈ సందర్భంగాఆయన కోరారు. సమావేశంలో పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు గాజుల రమేష్ తదిరులున్నారు.

## 49వ డివిజన్‌లో ఈద్ మిలాప్ జమాతే ఇస్లామియా కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్ అశోక్‌నగర్‌లోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో కార్పొరేటర్ సనా ఫకృద్దీన్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ జమాతే ఇస్లామియా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, 300 మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

**జమ్మికుంట, ప్రభాత వార్త:** శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం భూమి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పాఠశాలలో స్వర్ణ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా పాఠశాల ఆవరణలో ఆదివారం రోజున నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పాఠశాల ప్రారంభ ప్రబంధకారిణి అధ్యక్షులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, పాఠశాల ప్రారంభ కార్యదర్శి చొక్కా రావు, పాఠశాల ప్రారంభ ప్రధానాచార్య పూజారి సాంబయ్య, సరస్వతి విద్యాపీఠ విభాగ్ ప్రముఖ కాటం రవీందర్, సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తెల్ల రాజమౌళి, డాక్టర్ చెట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజిరెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, గుండా తిరుపతయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు దిడ్డి రాము, పాతకాల రమేష్, రావికంటి నీలకంఠం, మామిడి ఐలయ్య, బాదం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**– శిశు మందిరాల అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా..... తుమ్మేటి సమ్మిరెడ్డి**

శిశు మందిరాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి పేరు తెచ్చుకునే విధంగా విద్యను బోధిస్తారని ఉపాధ్యాయులను కొనియాడారు. అంతేకాకుండా సమాజానికి సేవ చేసే విద్యార్థులుగా పేరొందినారని గుర్తు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తట్టుకుని విద్యాపీఠం నిలదొక్కుకోవడం పూర్వ విద్యార్థుల ఘనతేనని ఆయన మెచ్చుకున్నారు.



# పంచాయితి కార్యదర్శుల నిరవధిక సమ్మె

**చొప్పదండి ప్రభాతవార్త:**



పంచాయితీకార్యదర్శులను రెగ్యులర్ కార్యదర్శులుగా గుర్తించాలని నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ మేరకు మండలపరిషత్ కార్యాలయం ముందు వారు నిరసనను తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్‌ను నేరవేర్చాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం 3 సంవత్సరాలు సర్వీసు నిండిన తర్వాత చెప్పి జిఒ నెం. 26 ద్వారా మరో సంవత్సరం పొడిగించారని అన్నారు. రెగ్యులరైజ్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు. కార్యదర్శులకు మద్దతుగా అన్ని గ్రామ పంచాయితీలకు తాళాలు వేసి ఉద్యమం తీవ్రతరం చేస్తామని భూపాలపట్నం ఉపసర్పంచ్ కిట్టుగౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# దేశ ప్రధాని నరేంద్రమోడీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్

### కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం పట్టణంలోని గాంధీనగర్‌లోని బిజెపి దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు నక్క జీవన్ ఆధ్వర్యంలో 12వ వార్డులో 200వ బూత్‌లో భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా పట్టణ శాఖ ఉపాధ్యాక్షులు ఒరుగంటి హరికృష్ణ నివాసంలో దళితమోర్చా కార్యకర్తలతో కలిసి ప్రధాని నరేంద్రమోడీ మన్ కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్‌తో పాటు దళితమోర్చా జిల్లా శాఖ అధ్యక్షులు లక్ష్మీనారాయణస్వామి,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, నాయకులు జశ్వంత్, కళ్యాన్, ప్రతాప్, చందు, సుధాకర్,మహేష్,వినీత్,నారాయణ,పవన్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరం

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని సేవాదళ్ ఆధ్వర్యంలో ఏసుకొనిగుట్ట ప్రాంతంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో శ్రీసాయి దంత వైద్యశాల వైద్యులు సిరికొండ శ్రీనివాస్ సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుల కాలనీలోని సుమారు 150మంది వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవిప్రభాకర్, సేవాదళ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పుప్పాల నాగరాజు, వెగ్యారపు అభిషేక్, సహాయ కార్యదర్శి సోహైల్, వార్డు ప్రజలు పాషా, మున్నా, శ్రీనివాస్, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ హర్షనీయం

### – జిల్లా అధ్యక్షులు నేవూరి ప్రేమ్ సాగర్



**చొప్పదండి ప్రభాతవార్త:** రెండు దశాబ్దాలకు పైగా తెలంగాణ రాష్ట్రంలో చాలీచాలని వేతనాలతో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నవారిని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు క్రమబద్ధీకరించడం హర్షనియమని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఒప్పంద అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు నేవూరిప్రేమ్‌సాగర్ అన్నారు. ఆదివారం నూతన తెలంగాణ సచివాలయంలో క్రమబద్ధీకరణఫైలుపై సంతకం పెట్టడంతో కాంట్రాక్టుల ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్రంలోని కాంట్రాక్టు ఉద్యోగులు వారి కుటుంబాలు కెసిఆర్‌కు బాసటగా నిలుస్తాయని అన్నారు.

# ముస్కు భూమారెడ్డి దశదిన కర్మకు హాజరైన

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి యొక్క తాత,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి నాన్న ముస్కు భూమారెడ్డి,గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా ఆదివారం రోజున నిర్వహించిన వారి దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్‌రెడ్డి,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్,వెల్గటూర్ గ్రామ సర్పంచ్ మురళి,రేవెళ్ల సత్యనారాయణ,బీమా సంతోష్, రాంరెడ్డి, తిరుపతిరెడ్డి, లింగయ్య,రాజారావు,రాజేశ్వర్‌రావు,రామ్మోహన్‌రెడ్డి,నేరెళ్ల మహేష్,గెల్లు శ్రీనివాస్,గుమ్ముల వెంకటేష్, విజయ్,వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా మజీద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని డాగ్ బంగ్లా మజీద్‌లో ఈద్గా మజీద్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానవక్త గౌసురహ్మన్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఒక్క విశిష్టత, ప్రాముఖ్యం, రంజాన్ ఉపవాసం వల్ల మనిషికి జరిగే మేలుపై అవగాహన కల్పించారు. మనదేశంలో కులమతాలన్నీ భిన్నత్వంలో ఏకత్వంగా కలిసిమెలిసి ఉంటున్నామని, భారతదేశం ఎన్నో రకాల పూలమొక్కలతో కలిసి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు అనూప్‌రావు, రాజేష్, అన్వేష్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ,. మాడవేని నరేష్, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, సీపీఐ నాయకులుచెన్న విశ్వనాథం, పేట భాస్కర్ నాయకులు సజ్జు రఫీ, ఫసియొద్దీన్, రహిం, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మారం జగదీశ్వర్‌ను సన్మానించిన జగిత్యాల జిల్లా టిఎన్జీవో నాయకులు



**జగిత్యాల,ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని టిఎన్జీవోల కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర సంఘం నకు జరిగిన ఎన్నికలలో తెలంగాణ ఎన్జీవోల కేంద్రం సంఘం ప్రధాన కార్యదర్శిగా మొట్టమొదటి సారిగా మారం జగదీశ్వర్ అత్యధిక మెజారిటీతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన సందర్భంగా మారం జగదీశ్వర్‌ను మామిడి రమేష్,ప్రధాన కార్యదర్శి,తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో సన్మానించారు. వారికి హృదయపూర్వక శుభినందనలు తెలిపారు. టిఎన్జీవోల నీటిపారుదల శాఖ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సల్వాజి శ్రీనివాస్,వరాల ఆంజనేయులు,ఎమ్‌డి షటోసోద్దిన్ వున్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామానికి చెందిన వేల్పుల శేషవ్వ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను తిమ్మాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రావుల రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట సర్పంచ్ వద్లూరి శంకర్, ఎంపిటిసి కనకం కొమురయ్య ఉన్నారు.

# గర్శకుర్తి గ్రామాన్నిమండలంగా ప్రకటించాలి

## -మండలం సాధన కమిటి డిమాండ్




**గంగాధర ప్రభాతవార్త:** గంగాధర మండలం గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం మండల సాధన సమితి ఆద్వర్యంలో స్థానికులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు రిలే నిరాహర దీక్ష చెపట్టారు. ప్రజల సౌలభ్యం కోసం గర్శకుర్తి గ్రామాన్ని ప్రభుత్వం వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని రిలే నిరాహార దీక్ష బూనిన సాధన సమితి సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆవిర్బావానికి ముందు కరీంనగర్ ఎంపి గా పోటీ చేసిన ప్రస్తుతం సిఎం కెసిఆర్ ఆనాటి ఎన్నికల బహిరంగ సభలో గర్శకుర్తి గ్రామాన్ని మండలకేంద్రంగా ఏర్పాటు చేస్తామని హమీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హమీ మేరకు గర్శకుర్తిని తక్షణమే మండల కేంద్రంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావం కాగానే గర్శకుర్తిని మండల కేంద్రంగా ప్రకటిస్తామని సిఎం కెసిఆర్ ఇచ్చిన హమీ నేటికి అమలు చేయకపోవడం బాధకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావం తర్వాత ఆయా జిల్లాలో కొత్త గ్రామపంచాయితీలు, కొత్త మండలాలను ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. 1982 సంవత్సరం నుండి గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయలంటూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నామని అన్నారు. గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం వల్లగర్శకుర్తి గ్రామాన్ని అనుకుని ఉన్న తాడిజేర్రి, రంగారావుపల్లి, ఉప్పరమల్యాల, వెంకంపల్లి, కాసారం, గట్టుభూత్కుర్, చిన్న ఆచంపల్లి, పెద్ద ఆచంపల్లి తో పాటు పలు గ్రామాలకు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజల ఆకాంక్షను అనుగుణంగా తక్షణమే మండల కేంద్రంగా గుర్తించాలని లేదంటే నేడు చేపట్టిన రిలేనిరాహరదీక్ష మండల కేంద్రం ఏర్పాటు చేసే వరకు కొనసాగిస్తామని మండల సాధన సమిటి సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో వివరించారు. రిలే నిరహర దీక్షకు ముందు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోర్యాలీ నిర్వహించి దీక్షబూనారు. ఈ రిలే నిరాహార దీక్షలో మండల సాధన సమితి సభ్యులుగడ్డం నారాయణ, అలువాల శ్రీనివాస్, పొత్తూరి సురేష్, కల్వకోట శ్రీనివాసరావు, కంటం రాజమల్లయ్య, రేణిగుంట రమేష్, మల్లయ్య, లింగంపల్లి రవి, నల్ల శ్రీనివాస్, చిందం ఆంజనేయులు, భాస్కర్, చిప్ప శ్రీనివాస్, చిందం బీమయ్యతోపాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గోన్నారు.

# సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** హైదరాబాద్ నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన దవల వర్ణకాంతులతో ధగధగలాడుతున్న అద్భుతమైన కట్టడం ముందు పెద్ద పెద్ద అక్షరాలతో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం సౌధాన్ని దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిపి, నేడు సౌధాన్ని ప్రారంభించిన శుభ సందర్భంగా రాష్ట్ర సిఎం కేసీఆర్, రాష్ట్ర సాంస్కృతిక సారథి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండలం పక్షాన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు పారునంది జలపతి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి నిలువెత్తు 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పి, కొత్తగా నిర్మించుకున్న తెలంగాణ పాలన సౌధానికి అంబేద్కర్ పేరుని ఖరారు చేసి దళితుల ఆత్మగౌరవానికి పెద్దపీత వేస్తూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, ఔన్నత్యాన్ని చాటుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు వంతడపుల సంపత్, సహాయ కార్యదర్శి కోయడ మురళి, నియోజకవర్గ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గంగిపల్లి సంపత్, కిన్నెర సతీష్, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, అధ్యక్ష, సలహదారులు బుర్ర రవన్న, దుర్గం రాజ మల్లయ్య, తాళ్ళపల్లి నందకిషోర్, రోడ్డ రమేష్, తూర్పాటి అజయ్, గాజ సాగర్, అలవాల సంపత్, అసంపల్లి అశోక్, తాటిపల్లి సంపత్, తిరుపతి, కనుకయ్య, మల్లేష్, అంజి, సంతోష్, ప్రభాకర్, లక్ష్మణ్, సునీల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి గింజను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను గింజను ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఇమ్రాన్ డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపులో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలో మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతుల పట్ల కనీసం కనికరం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఒక వైపు పంట చేతికచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతన్నలు పూర్తిగా నష్టపోయి ఉన్న కొంచెం ధాన్యాన్నికొనుగోలు కేంద్రాలకు పట్టుకస్తే తూకం పేరుతో, తేమ పేరుతో, ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంటే కనీసం వారిని పట్టించుకునే నాధుడే కరువైయ్యాడని మండిపడ్డారు. స్ధానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కి పదవులపై ఉన్న శ్రద్ధ రైతన్నలపై ఉంటే బాగుండేదని, నియోజకవర్గ రైతుల గోసలు కనబడడం లేదని ఎద్దేవా చేశారు. ధాన్యం కొనుగోలులో ఇంకా ఎలాంటి జాప్యం జరిగితే బిఆర్ఎస్, బిజెపి నాయకుల ఇళ్ళ ముందు నిరసన వ్యక్తం చేస్తామని పేర్కొన్నారు.

## వైభవంగా వాసవీమాత జయంతి వేడుకలు



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి క్షేత్రంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవీమాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణ, మండల, ఆర్యవైశ్య సంఘాలు, వాసవీ నిత్యాన్నసత్రం ఆధ్వర్యంలో వాసవీమాత ఆలయంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అలాగే మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించగా సుమారు 120 మంది మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఇట్టి వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు ముడికె శ్రీనివాస్, కూరగాయల సంతోష్, సాయిని సత్తయ్య, చౌడాలపు సతీష్, రంగ శంకర్, రంగ శ్రీనివాస్, గుడిశెట్టి శ్రీనివాస్, ముక్కెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మానకొండూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1991 - 92వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తిమ్మాపూర్ మండలంలోని అల్గునూర్‌లో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకున్నారు. దాదాపు 31 ఏళ్ళ తర్వాత కలుసుకుని ఒకరినొక్కరు పరిచయం చేసుకుని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చిన్నప్పుడు స్కూల్‌లో చదువుతూ ఆడిన ఆటలు, చేసిన చిలిపి పనులు గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ముఖ్య అతిధులుగా పిలిచి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ.... మేము నేర్పిన చదువును సద్వినియోగం చేసుకుని వివిధ రకాల వృత్తులను చేస్తూ ఉద్యోగాల్లో స్థిరపడడం, ఇన్నేళ్ళ తర్వాత ఒకే వేదికగా అందరూ కలుసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.... 31 ఏళ్ళ తర్వాత ఆత్మీయ సమ్మేళనం ద్వారా తమకు చదువు నేర్పిన గురువులను, తమతో చదువుకున్న తోటి విద్యార్థులను ఒకే వేదికగా కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. బడిలో చదివే రోజులను గుర్తు చేసుకుని మళ్ళీ ఆ రోజులు వస్తే బాగుండునని, ఒకప్పుడు బడిలో ఇప్పుడున్న వసతులు లేవని, కానీ ఇప్పుడు విద్యార్థులకు మంచి సౌకర్యాలు ఉన్నాయని, మన పిల్లలను మంచిగా చదివించాలన్నారు. ఈ సమ్మేళనాన్ని తమ భూజాలపై వేసుకుని విజయవంతం చేసిన మోదుంపల్లి గణేష్, ఆకుల మధు, మడ్డి రమేష్, బుర్ర సత్యం, బైరిశెట్టి కిరణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, ప్రభాత వార్త:** మే 7 న బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు జాతీయ అధ్యక్షురాలు మాయావతి హజరవుతున్నారని బిఎస్‌పి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో సభను విజయవంతం చేయాలని బిఎస్‌పి నాయకులు కోరారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో ఆదివారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మేటి సమ్మిరెడ్డి, బిఎస్‌పి నార్త్ జోన్ మహిళా కన్వీనర్ ఆకినపల్లి శిరీష, హుజురాబాద్ ఇంచార్జ్ మారేపల్లి మొగిలయ్య, తిరుపతయ్య, ప్రభుదాస్, కనకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి లక్ష వస్త్ర సమర్పణ చేసి, ఆలంకరణ చేశారు. అభిషేకం, విశేష పూజలు నిర్వహించిన ఆనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు సూర లక్ష్మికాంతం, పట్టణ సంఘం అద్యక్షులు సిరిపురం రాజు, మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కొల్లూరి జితేందర్, కోశాధికారి తొడుపునూరి సందీప్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరుని కళ్యాణం

వలిగొండ ప్రభాతవార్త:
అంగరంగ వైభవంగా నేత్రానంద దాయకంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం యాదాద్రి దేవస్థాన అర్చకులు కారంపూడి లక్ష్మినరసింహ మహోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని వెల్వర్తి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి 10వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఆలయ చైర్మన్ నానమాల ఉప్పలయ్య దపంతులు అంజేయడం జరిగింది. ప్రసాద లడ్డును చెగూరి హరిప్రసాద్ లావణ్య అందించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని సీలోజు బ్రహ్మాచారి జ్ఞాపకార్థ అతని కుటుం సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్తయ్య, దర్మకర్తలు సిటోజు వెంకట్‌నారాయణ, బూడిద సుగుణ నర్సింహ, కోడితాల విజయ్, కల్యూరి ఉపసత్తయ్య, అర్చకులు పొంగులకొండ ఆదిత్య శర్మ, దుర్గామాత కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో భారీ వర్షం .. ఈదురు గాలులు -విద్యుత్ సరఫరా బంద్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :
మండలం కేంద్రంతో పాటు మండలంలో పలు గ్రామాలలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలుల తాకిడికి చెట్లు ప్రధాన రోడ్ల వెంబడి చెట్లు నేలకూళాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ ఈదురుగాలులు రావడంతో ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులపై కప్పి ఉంచిన పరదలు, గాల్లో కొట్టుకుపోయాయి. దీంతో ఆరబోయిన ధాన్యం రైతుల కళ్ళముందే తడిసి పోయి వరద నీటిలో కొట్టుకుపోయింది. మండలంలో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. ఆందోళనకు గురవుతున్న రైతులు ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు నిబంధనలను పాటించాలి

## చిన్నారులకు ఆసరాగా అలంబన

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 30 ప్రభాతవార్త
రోడ్డు పై వెళ్ళేటప్పుడు భద్రతా నియమాలను పాటించడంవలన మనతో పాటు మనకోసం ఎదురుచూసే కుటుంబ సభ్యులకు కూడా మనం ధైర్యం కలిగించినవ ఆరిమి అవుతామని , అదే విధంగా మద్యం మత్తులో వాహనాలను నడుపరాదని అదనపు డిజిపి శివధర్ రెడ్డి ,ఎస్పీ అపూర్వ రావులు అన్నారు. రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించడంవల్ల



800పైచిలుకు మరణాలు నమోదయ్యాయని వారు అన్నారు. ఆదివారం మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో హైద్రాబాదు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆలంబన కార్యక్రమ ప్రారంభానికి వారు ముఖ్యఅతిధులుగా హాజరయి మాట్లాడారు. ఇటీవలి గ్రామంలో అప్పుబాధతో బలవన్మరణం చెందిన యువరైతు బండారు స్వామి కుమార్తెలకు చదువు



మరియు పౌష్టికాహారాన్ని అందజేయడానికి వారు ముందుకు రావడం పట్ల అధికారులు మరియు గ్రామస్థులు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. రోటరీ క్లబ్, రోజరీ చిరటబుల్ ట్రస్ట్ డా॥అమర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలంబన కార్యక్రమంలో ద్వారా తండ్రిని కోల్పోయిన బండారు వాసవి, వైష్ణవి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్యనారాయణ పిల్లలు తోట్ల అక్షిత, అద్వత్‌లకు వారి విద్యావసారలకు సంబంధించి ఒక్కొక్కరికి రూ. 40,000 మరియు పౌష్టికాహారం కోసం నెలకు వెయ్యి రూపాల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్‌లు రాజశేఖర్ రెడ్డి, డా॥శంకర్ రెడ్డి, డా॥ఎస్, వి, రామ్ ప్రసాద్, మల్లెల ఉదయ్ కుమార్, ప్రాజెక్టు నిర్వాహకులు జాలా మధుసుధన్ రెడ్డి, రాజేశ్, నరసింహం, సాంబశివరావు, శేఖర్, లక్ష్మీనారాయణ, మధుసుధన్ రావు, గ్రామ సర్పంచ్ బింగి కొండయ్య, శ్రీనివాస్ రెడ్డి, పుచ్చకాయల వెంకట్ రెడ్డి, లబ్దిదారుల కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యే క పూజలు నిర్వ హించి కళ్యాణతంతు కార్య క్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని



తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిబ్బందిపై యజమాని దాడి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులోగల చిల్లి రెస్టారెంట్ నిర్వహిస్తున్న యజమాని అరవింద్ అందులో పనిచేసే సిబ్బంది అంగోతు ఆది, అంగోత్ అనిల్‌పై గత రాత్రి చెయ్యి చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితులు ఆది, అనిల్ తెలిపిన వివరాల ప్రకారం హాలియా పరిధిలోని రంగుండ్ల గ్రామానికి చెందిన అంగోతు ఆది, అంగోతు అనిల్ ఇటీవల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తిచేసుకున్నారు. వేసవి సెలవులు కావడంతో ఈవిద్యార్థులు ఆది, అనిల్ హాలియాలో ఉండే ఓ మధ్యవర్తి ద్వారా కొండమల్లేపల్లి పట్టణంలోని చిల్లీ రెస్టారెంట్‌లో కొద్దిరోజుల క్రితమే పనిలో చేరారు. ఈక్రమంలో శనివారం రాత్రి యజమాని వీరిపై దురుసుగా ప్రవర్తించి కొట్టడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. యజమానితోపాటు వంటగదిలో పనిచేసే సంతోష్‌తో కలిసి ఇద్దరు తమకు చితకబాదారని గొంతుకు కింద ఉన్న గోర్లు గీరుకుపోయినట్లు చూపించారు. మైనర్ విద్యార్థులను పనిచేయించుకోవడమే కాకుండా వారిని రాత్రికిరాత్రే ఉన్నఫలంగా హోటల్ నుంచి తొలగించి బయిటకు పంపడం జరిగిందని ఆవిద్యార్థులు చెబుతున్నారు. తమపై దురుసుగా ప్రవర్తించిన హోటల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని ఆది, అనిల్‌లు ఏడుస్తూ పత్రికల ముఖంగా అభ ్యర్థించారు. ఈవిషయంపై యజమానిని వివరణ అడుగగా ఆది, అనిల్ మొదటి పనిచెపి ్తనా పనిచేయకపోవడంతోపాటు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్నారని దీంతో వారిని మందలించానని యజమాని తెలిపాడు,. మందలిస్తే శరీరంపై గాట్లు ఎందుకు పడ్డాయని అడుగగా మా హోటల్‌లో జరిగిన విషయాలు మీకు ఎందుకు ఇది మీకు చెప్పవలసిన అవసరం లేదని విలేకర్లతో దురుసుగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఈవిషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

# ఎంఎల్ఎ రవీంద్రకుమార్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించం

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త
ఎంఎల్ఎ రవీంద్రకుమార్ గురించి మాట్లాడే అర్హత సిరాజ్‌ఖాన్‌కి లేదు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రూ నాయక్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ రవీ ంద్రకుమార్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించం అని ఆయన అన్నారు. ఆరోజు దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం పొత్తులో భాగంగా ఎంఎల్ఎ రవీంద్రకుమార్‌ని గెలిపించారు. అది గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. కబ్జాల గురించి, అవినీతి గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని ఆయన తెలిపారు. ఎంఎల్ఎ రవీంద్రకుమార్‌తోనే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. దళితబంధు పథకంలో కమిషన్ తీసుకున్నాడనడం అవాస్తవమని, కావాలంటే లబ్ధిదారులను తెలుసుకోవాలని ఆయన అన్నారు. తప్పుడు ప్రచారం చేసినట్లు హెచ్ఎంటివి వారు కూడా



ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. మచ్చలేని మా నాయకుడు ఎంఎల్ఎని విమర్శిస్తే ఊరుకోమ అని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రమావత్ తులసీరాం, రమేష్, హరికృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త
ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీమాత జయంతి వేడుకలను ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశ్యారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె జనార్ధన్, ధనలక్ష్మి, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా ధనుంజయ్య, కామిశెట్టి పాండరయ్య, రాచమళ్ల నర్సింహ, బూర్గు కుమార్, తేరటిపల్లి బుచ్చిరాములు, విఠల్, దాచేపల్లి వెంకటేశ్వర్లు, సోమజగన్, దొడ్డి



## అవినీతి ఎమ్మెల్యేలపై కేసులు పెట్టాలి

*కోదాడ టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

దళితబంధు పథకంలో లబ్దిదారుల నుండి డబ్బు తీసుకుని అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలకు శిక్షలు పడేలా సీఎం కెసిఆర్ చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ దళితబంధు పథకం లబ్దిదారుల నుండి స్వంత పార్టీ ఎమ్మెల్యేలే కొందరు రూ.2-3 లక్షలు లంచం తీసుకున్నట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని, వారికి రాబోయే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఇవ్వనని బహిరంగంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దళితబంధు పథకంలో లబ్దిదారులకు ఇచ్చింది బిఆర్ఎస్ పార్టీ స్వంత డబ్బు కాదని, అది రాష్ట్ర ఆస్తి, ప్రజల సొత్తు అని తెలిపారు. అటువంటప్పుడు ఎమ్మెల్యేల అవినీతి వ్యవహారం తన పార్టీ స్వంత వ్యవహారంగా చూడడం కెసిఆర్‌కు తగదని చెప్పారు. ప్రజా సొత్తును దిగమింగిన అవినీతిపరులను శిక్షించే అధికారం న్యాయస్థానాలకే ఉందన్నారు. అవినీతికి పాల్పడిన వారి చిట్టా తన వద్ద ఉన్నదని, వారికి టిక్కెట్‌లు ఇవ్వనని ఎమ్మెల్యేలను బెదిరించడం కన్నా ఆ సమాచారాన్ని అవినీతి నిరోధకశాఖ అధికారులకు అందజేసి కేసులు నమోదు చేయించి న్యాయస్థాన ంలో శిక్షలు పడేలా ఒక ప్రజాప్రతినిధిగా, ప్రభుత్వ అధినేతగా కెసిఆర్ భాధ్యత వహించాలని కోరారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టి వారికి శిక్షలు పడేలా తక్షణ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో కెసిఆర్ మాటలను ప్రజలెవరూ నమ్మరని తెలిపారు.

## ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు

*అనంతగిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు హాజరై ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గద్దె రఘు, కొల్లు సుబ్బారావు, గద్దె మురళి, గంటా సురేందర్, పగిడి లక్ష్మిల సహకారంతో నిర వ్రహించిన ఉత్సవాలలో పలువురు మాట్లాడుతూ ఎన్‌టి రామారావు తెలుగు జాతి గౌరవాన్ని నిలబెట్టిన మహాఘనుడు అని, అతి తక్కువ కాలంలో రాజకీయాల్లో తనదైన ముద్రను వేసుకున్న మహానుభావుడు అని, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్‌టిఆర్‌దన్నారు. అనంతరం పులిహోర, పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె వెంకటయ్య, పగిడి రామారావు, గద్దె వెంకటేశ్వరరావు, గంటా సత్యనారాయణ, గద్దె మురళి, గద్దె మధు, నేరళ్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**చలివేంద్రం ప్రారంభం:**

మాజీ సర్పంచ్ గద్దె రామారావు జ్ఞాపకార్థం కుమారుడు గద్దె రఘు సహాయంతో గ్రామపంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపిపి చుండూరు వెంకట్వేర్లు ప్రారంభించారు. గద్దె రఘును పలువురు అభినందించారు.

## మానసిక వికలాంగ కేంద్రంలో అల్పాహారం పంపిణీ

*కోదాడ రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



కోదాడ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో చల్లా లక్ష్మీనర్సయ్య కుమార్తె అనూష జన్మదినం సందర్భంగా ఆదివారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో పిల్లలకు అల్పాహారం, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగా కోటేశ్వరరావు, చల్లా లక్ష్మీనర్సయ్య, కొత్త శ్రీకాంత్, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత బంధు అవినీతిపై నిరసన ప్రదర్శన

*మునగాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

దళిత బంధు అవినీతిపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల కే ంద్రంలో అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు పథకానికి సంబంధించి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు రూ. 2 - 3 లక్షలు లంచం తీసుకున్నట్లుగా నా దగ్గర చిట్టా ఉందని మాట్లాడారని, చిట్టాను ముఖ్యమంత్రి కెసిఆర్ బహిర్గతం చేయాలని, అటువంటి వారిని బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలన్నారు. దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర గవర్నర్ తెప్పించుకోవాలని, ఎమ్మెల్యేలు అవినీతి చేశారని ఆ చిట్టా తన వద్ద ఉందని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఈ కేసును సుమోటోగా హైకోర్టు తీసుకోవాలని



వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, ఎంఎస్‌సి మండల కోఆర్డినేటర్ లంజపల్లి శ్రీను మాదిగ, పాతకొట్ల నాగరాజు మాదిగ, లంజపల్లి నాగరాజు, మాతంగి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వాసవి కన్యకాపరమేశ్వరి జన్మదినోత్సవం

*కోదాడ రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా పట్టణంలోని కోదండరామాలయంలో ఉన్న అమ్మవారి ఆలయం నందు వేడుకలను వేద పండితులు వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుండి పంచా మృతాభిషేకాలు, తీరొక్క పూలతో పుష్పాలంకరణ, లలితా సహస్ర నామం, సాయంత్రం వేళలో పవళింపు సేవ వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగుబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ



మధుసూదన్, యర్ర భారతమ్మ, యర్రా శ్రీనివాసరావు, చంద్రశేఖర్, నాగభూషణం, యర్ర వశిష్ట, నాగుబండి హైమావతి, నందగోపాల్, పైడిమర్రి నారాయణరావు, నీలా సత్యనారాయణ, పందిరి సత్యనారాయణ, పైడిమర్రి వెంకటనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి ప్రసాద్, రంగా కోటి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరత్న విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*

పట్టణంలోని అతిధి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం శ్రీరత్న విద్యానికేతన్ పూర్వ యాజమాన్యం అమరారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ పార సీతయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట కలవడం చాలా ఆనందదాయకమన్నారు. విద్యార్థులందరూ ముున్ముందు రోజుల్లో సుఖశాంతులతో వర్ధిల్లుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మరల ఈ రోజు అందరం ఒకే చోట ఉండి పూర్వం జరిగిన జ్ఞాపకాలను, స్మృతులను గుర్తు తెచ్చుకోవడం వాటి గురించి



మాట్లాడుకోవడం చాలా సంతోషకంగా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు లింగరాజు, గోపి, శ్రీదేవి, ఉమాదేవి, పద్మజ, వెంకటమ్మ, బండ్ల దాసు, కొమ్ము వెంకటేష్, మల్లీశ్వరి, కుడుముల సైదులు, పందిపోటు వెంకటేష్, ఉపేందర్, కోటేశ్వరి, వసంత, అమూల్య, రేణుక, గాయత్రి, పాపారావు, కామాల రవి, పందిపోటు రమేష్, ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

*మునగాల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన మహోత్సవ వేడుకలు ఆదివారం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం మండల అధ్యక్షుడు బంగారపు శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అరాధన మహోత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాశి నాగార్జునచారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనాలకోట నాగమణి, వెలది వెంకటప్పచారి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*నడిగూడెం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త*


స్థానిక కొల్లు పాపయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1968వ సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివార ం ఘనంగా నిర్వహించారు. 53 సంవత్సరాల తరువాత బాల్యమిత్రులు ఒకచోట కలిసి ఆత్మీయంగా పలకరించుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువు షేక్ వెంకటేశ్వర్లు దంపతులను ఈ సందర్భంగా సన్మానించారు. గురువుల ప్రోత్సాహం, చక్కటి విద్యాభోదనతోనే ఉన్నత స్థాయికి ఎదిగామని, జీవితంలో రాణించామని పూర్వ విద్యార్థులు అన్నారు. పూర్వ విద్యార్థి రాంబాబు పాఠశాలకు రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రసాద్, నాగేశ్వరరావు, రాంబాయి, సీతమ్మ, వెంకటేశ ్వర్లు, జితే ంద్రబాబు, శ్రీనివాస్, మౌలానా, జానిమియా, నిరంజన్‌రెడ్డి



# ఈదురు గాలులు వడగండ్ల వాన

**- కల్లాల్లో తడిసి ముద్దయిన వరి ధాన్యం - కుదేలవుతున్న రైతుల జీవితాలు**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** మళ్లీ ప్రకృతి కన్నెర్ర చేసింది. ఆదివారం ఈదురుగాలులు భారీ వర్షం కురవడంతో కల్లాల్లో కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మొన్న కురిసిన వర్షానికి వరి పంట, కూరగాయలు, మామిడి పంట నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లింది.ఆదివారం ఆకస్మికంగా కురిసిన వర్షానికి పొలాల్లో వర్షపు నీరు చేరి వరి పంట కోయడానికి కూడా ఇబ్బంది ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే దశలో వడగండ్ల వానలతో కొద్దో గొప్పో వరి పంట చేతికి వస్తుందనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది. వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయకపోవడంతో వాన బారినపడకుండా ఉండేందుకు రైతులు పడుతున్న కష్టం ఇంత అంత కాదు.ఎలిగేడు మండలంలో మధ్యాహ్నం కురిసిన వర్షానికి



కల్లాల్లో ఉన్న వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి వరి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరగా కాంట వేసేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.

## డప్పు చప్పుళ్ళతో మార్మోగిన పోచమ్మ ఆలయాలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం రోజున పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు నెత్తిన బోనం ధరించి, డప్పు చప్పుళ్ళతో ఊరేగింపులుగా వెళ్లి ఆలయంనకు చేరుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సుందరగిరిలో యాదవ, మున్నూరు, గౌడ కులస్థులతో బాటు ముదిరాజ్ కులస్థులు కూడా పోచమ్మ బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్‌తో బాటు వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విషాదం...

**-ట్రాక్టర్ కింద పడి ఆరేళ్ల బాలిక మృతి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** ట్రాక్టర్ కింద పడి ఓ ఆరేళ్ల చిన్నారి మృతిచెందడంతో మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంకుసాపూర్ గ్రామానికి చెందిన ఓ బిఆర్ఎస్ నాయకుడి పొలంలో పాతేందుకు ఖనిలు(భూమి హద్దులు పాతే బండరాళ్లు) తీసుకువచ్చేందుకు వద్దెర కాలనీకి చెందిన సురేష్ స్వప్నలు కూలి పనికి ట్రాక్టర్‌పై వెళ్లారు. వెళ్లే క్రమంలో వారి కూతురు రిత్విక‌ను వెంట తీసుకని వెళ్లారు. కాగా తిరిగి వస్తుండగా డ్రైవర్ పక్కన కూర్చున్న రిత్విక ప్రమాదవశాత్తూ జారి కిందపడడంతో బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. బాలికపై నుండి ట్రాక్టర్ ట్రాలీ వెళ్లడంతో బాలిక అక్కడికక్కడే మృతిచెందినట్లు వారు తెలిపారు. బాలిక మృతదేహాన్ని సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్నారి మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.



## గౌడ్‌లు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించాలి

**కోరుట్ల మండల నూతన కమిటీ నియామకం**



**కోరుట్ల, ప్రభాతవార్త**

గౌడ్ల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 12మంది సైన్యంతో పోరాటాన్ని ప్రారంభించి వేలాది మంది సైన్యాన్ని కూడగట్టుకొని గోల్కొండ ఖిల్లా స్వాధీనం చేసుకున్నట్లుగా, రాష్ట్రంలోని గౌడ కులస్థులంతా ఒక్కతాటిపైకి వచ్చి రాజ్యాధికారం సాధించాలని గౌడ్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో గోపా కోరుట్ల మండల సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలో సభ్యత్వం పెంచాలని, గోపా అభివృద్ధికి సభ్యులంతా కృషి చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రాజకీయ పార్టీల నాయకులు మన కుల సంఘ సభ్యులను విభజించి పాలించడం ద్వారా మనలో ఐక్యమైత్యం కొరవడిందని, గౌడ్‌లంతా భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం గోపా మండల కమిటీని ఎన్నికల అధికారులు అంబటి రాజయ్యగౌడ్, పరిశీలకులు తిరుమల సదాశివ్‌గౌడ్, గుర్రం సత్యనారాయణగౌడ్‌ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షునిగా గాడిపల్లి అంజయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా తిరుమల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి పోతుగంటి లక్ష్మీనారాయణగౌడ్, ఉపాధ్యక్షులుగా యాగండ్ల గంగాధర్‌గౌడ్, రంగు రమేష్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా తోడేటి రాజవర్ధన్‌గౌడ్, మదగోని సాయికృష్ణగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా మరిపెల్లి సత్యనారాయణగౌడ్, కార్యవర్గ సభ్యులుగా గంగాధరి శ్రీలలిత, సుందరగిరి వెంకటేష్‌గౌడ్, మీడియా ఇంచార్జీగా పోతుగంటి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. అనంతరం నూతన కమిటీచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తిని సత్యనారాయణగౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దుర్గపు రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్యగౌడ్, తిరుమల సదాశివ్‌గౌడ్‌లతో పాటూ గోపా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ మాత జయంతి ఉత్సవం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆర్యవైశ్య సంఘంలోని శ్రీవాసవీ మాతాలయంలో వాసవీ మాత జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త సుధీర్, జిల్లా పీఆర్ఓ అల్లాడి మహేష్, ముక్క రాజు, మేడి కిషన్, మానుక ప్రసాద్, కూరగాయల శ్రీహరి, నేతి శ్రీను, పోల రఘు, ఎలిమి నరసింహగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్




**మానకొండూర్, ప్రభాతవార్త :** సర్వాయి పాపన్న మోకుదెబ్బ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా కత్తి ప్రభాకర్‌గౌడ్‌ను నూతనంగా నియమించినట్లు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజిగౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదివారం తెలిపారు. ఇల్లందకుంట మండలంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ జిల్లా సమావేశం నిర్వహించారు. మానకొండూర్ మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన కత్తి ప్రభాకర్‌గౌడ్ గత కొంతకాలంగా గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం చేస్తున్న సేవలను గుర్తించి నూతనంగా జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు. గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం ప్రతిక్షణం పాటుపడతానని ప్రభాకర్‌గౌడ్ అన్నారు. నా నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజిగౌడ్, జిల్లా నాయకులకు కత్తి ప్రభాకర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావుల విజయ్‌బాబుగౌడ్, మోత్కూరు రఘుగౌడ్, రావుల రవికిరణ్‌గౌడ్, రావుల వినోద్, రావుల శివగౌడ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ఆరుకాలం శ్రమ నేలపాలు

**రాళ్ల వాన తడిసిన ధాన్యం**
**కన్నీరు పెట్టుకుంటున్న రైతన్నలు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** రైతులు ఆరుకాలం పాటు ఎండనకా, వాననకా చెమటోడ్చి కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో వరిధాన్యం పంటపై రాళ్ళ వర్షం కురవడంతో వరిపంట నేలపాలైె, సెంటర్లలో ధాన్యం తడిచి నీటిలో మునగడంతో ఆరుకాలం శ్రమ నేలపాలైె, కన్నీటిని మిగిల్చిందని మండల రైతులు కన్నీరు పెట్టుకున్నారు. మండలంలోని మానకొండూర్, వేగురుపల్లి, లింగాపూర్, లక్ష్మీపూర్, వెల్ది, ఊటూర్, వచ్చునూర్, గంగిపల్లి, మద్దికుంట, పోచంపల్లి, అన్నారం పలు గ్రామాల్లో ఆదివారం విచిన ఆకాల వర్షం, రాళ్లవానా కారణంగా వందల ఎకరాలకు పైగా పంట నేలపాలై నీటిలో మునిగింది. గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు లేక రైతుల వరిధాన్యం వర్షానికి తడిచి నీటిలో కొట్టుకుపోవడంతో దు:ఖంతో గుండెలు పగిలేలా రైతన్నలు కన్నీరు పెట్టుకుంటున్నారు. రైతులు వంటసాగుబడి కోసం అప్పుచేసి ఆరుకాలం పాటు కష్టపడి పండించిన పంటపై ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతన్నల శ్రమ నేలపాలైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈదురు గాలులతో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు విరిగి





నేలమట్టమయ్యాయి. పలు గ్రామాలలో ఈదురుగాలులతో కోతకొచ్చిన వరిపంట, మామిడి తోటలు, నేలమట్టమయ్యాయి. అకాల వర్షంతో నష్టపోయిన రైతులు తడిచిన ధాన్యం కుప్పల వద్ద కన్నీరు పెట్టుకున్నారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు.